
పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి

- ప్రధాని మోదీని కలిసిన ఎంపీ కవిత, జగిత్యాల నాయకులు
- జగిత్యాలలో ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతి


ప్రధాన మంత్రి మోదీని కలిసిన ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల/మెట్‌పల్లి 20

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

జగిత్యాల
శుక్రవారం | 4-8-2017

కల్తీ మాయ

- జిల్లాలో జోరుగా నిత్యావసర వస్తువులు, నూనె, నెయ్యి, కారం పొడి కల్తీ
- బియ్యంలో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులు
- పాల కల్తీతో అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు
- వ్యాపారుల మాయాజాలం

కల్తీ మాయాజాలం ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతోంది. కాసుల కోసం కక్కుర్తి పడుతూ కల్తీ అహార పదార్థాలను జనంలోకి వదులుతున్నారు. తక్కువ సమయం ఎక్కువ దిగుబడి కోసం కూరగాయల మొక్కలపై ఎన్నో రకాల మందులు పిచికారి చేస్తున్నారు. దొడ్డు బియ్యం సన్నబియ్యంగా మార్చుతూ కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. విత్తనాలు, పాలు, పండ్లు, నూనెలు, కారం ఆఖరుకు తాగే నీరు కూడా కల్తీ జరుగుతోంది. మినరల్ వాటర్ పేరిట మామూలు నీరు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అహార పదార్థాలపై నిఘా పెట్టాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉదాసీనంగా ఉండడంతో కల్తీ సామ్రాజ్యం విస్తరించింది.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9


ప్యాకింగ్ లేని మంచి నూనె (ఫైల్)


మాట్లాడుతున్న మురళీధర్‌రావు

జగిత్యాలలో బీజేపీ రాజ్యం రావాలి

- టీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ఏకైక పార్టీ బీజేపీ...
- పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం
- రైతులకు బేడీలు, అమాయకులపై దాడులా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు
- జగిత్యాలలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

- జగిత్యాల టౌన్ 3

ప్రభుత్వ సేవలు పారదర్శకం


ఈ ఆఫీస్ విధానం తెలుపుతున్న సబ్ కలెక్టర్ అలీ

- మెట్‌పల్లిలో 'ఈ - ఆఫీస్'
- దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో...
- అధికారులందరికీ డిజిటల్ కీ..
- తొలిసారిగా మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో..
- త్వరలో జిల్లా అంతటా అమలు

- మెట్‌పల్లి 9

ప్రభుత్వ సేవలన్నీ పారదర్శకం కానున్నాయి. పనులన్నీ వేగవంతంగా పారదర్శకంగా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తొలిసారిగా మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలో కాగిత రహిత సేవలు అందించేందుకు 'ఈ-ఆఫీస్' ఏర్పాటు చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆన్‌లైన్‌లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తారు. త్వరలోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అనుసంధానం చేయనున్నారు.

తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని మోసం

- ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు
- రూ. 1.05 లక్షల నగదు, 4 ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్ల స్వాధీనం

- మల్లాపూర్ 7

గృహాలపై విద్యుత్ తీగలను తొలగించాలి

- ఉద్యోగులను బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- అధికారులతో కలెక్టర్ శరత్

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల 20

మహిళా ఉద్యోగులకు
స్వీయ రక్షణ అవసరం

జగిత్యాల టౌన్ : అత్యాచార ఉదంతాల దృష్ట్యా తమ రక్షణపై మహిళా ఉద్యోగుల్లో ఆందోళన తీవ్రమైంది. ప్రధానంగా రాత్రి వేళల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగినిలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. స్వీయ రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగ పర్వం

వ్యక్తిగత జాగ్రత్తలు :
వ్యక్తిగతంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం అవసరమే. ఆపదల సమయంలో సాయం కోరటానికి పోలీస్‌స్టేషన్‌లు, బంధువులు, స్నేహితులు ఆఫీస్ సెక్యూరిటీ సిబ్బంది తదితరుల నెంబర్లు సెల్‌లో ఫీడ్ చేసి ఉంచుకోవాలి. స్వీయ రక్షణ విద్యలు నేర్చుకుని ఉంటే మంచిది. అపరిచితులకు, అవసరం లేదనుకునే వారికి సెల్ నెంబర్ ఇవ్వద్దు. ఆఫీసుకు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు జనం తిరుగాడే మార్గాల్లోనే ప్రయాణించాలి. వ్యక్తిగత వాహనాలు లేనప్పుడు ప్రజా రవాణా వాహనాల్లోనే ప్రయాణించాలి. ఆఫీసులో ఆలస్యమైతే ఇంటికి ఫోన్ చేసి చెప్పడం మంచిది. బంగారు ఆభరణాలు ధరించి ఆఫీసుకు వెళ్లొద్దు. ఆపద సమయాల్లో దుండగుల కంట్లో కారం చల్లడానికి కారంపొడి కూడా దగ్గర ఉంచుకోవాలి.

వేధింపుల నిరోధక కమిటీ :
మహిళ ఉద్యోగులను లైంగిక వేధింపుల నుంచి రక్షించేందుకు ప్రతి సంస్థలో వేధింపుల నిరోధక కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి చట్టపరమైన కొన్ని అధికారాలు ఉన్నాయి. వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలి. వేధింపుల నిరోధక కమిటీలో మహిళ సభ్యులు తప్పక ఉంటారు. మీ సమస్యను వారితో స్వేచ్ఛగా చెప్పుకునే వీలుంది. కమిటీ లేని కార్యాలయాల్లో, సంస్థల్లో ఉద్యోగినులే చొరవ తీసుకుని కమిటీ ఏర్పాటు చేయించుకోవాలి. ఇంకా మహిళ కమీషన్, మానవ హక్కుల కమీషన్‌వంటి అధికారిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవచ్చు.

యాజమాన్యాల బాధ్యత :
మహిళ ఉద్యోగుల రక్షణ బాధ్యత యాజమాన్యాలకు, కార్యాలయాల అధిపతులకు ఉంటుంది. రాత్రి డ్యూటీలు, తెల్లవారు జామున డ్యూటీలు మహిళ ఉద్యోగులకు వేయకూడదన్న నిబంధనలు ఉన్నాయి. ఐటీ కంపనీలు, కాల్ సెంటర్లువంటి వాటిలో మహిళలకు రాత్రి డ్యూటీలు వేసినా వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత యాజమాన్యాలకు ఉంటుంది. ఆస్పత్రుల్లో రాత్రి డ్యూటీ చేసే నర్సులకు, లేడీ డాక్టర్ల రక్షణకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసే బాధ్యత ప్రధాన వైద్య అధికారులకు ఉంటుంది.

పోలీసుల బాధ్యత :
ప్రతి కార్యాలయంలోనూ, సంస్థల్లోనూ పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు ప్రకటించి, ఎలాంటి ఆపద ఎదురైనా నిర్భయంగా తమకు ఫోన్ చేయాలని సూచించాలి. మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎలాంటి శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందో తెలియజేసే బోర్డులను కార్యాలయాల్లో, సంస్థల్లో, ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేయడం వలన చాలా ఉపయోగం ఉంటుంది.

మనోధైర్యం కోల్పోవద్దు
ఉద్యోగ జేఏసీ జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



ఉద్యోగినులు మనోధైర్యం కోల్పోవద్దు. కొంచెం ధైర్యం, ఇంకొంచెం అప్రమత్తత ఉంటే చాలు. రక్షణ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏ ఆందోళన లేకుండా ఉద్యోగం చేసుకోవచ్చు.

బ్యాంక్ లాకర్ కీ మిస్సయిందా?

మీకోసం



● ఇందుకోసం ఉందో అవకాశం ● లాకర్ బ్రేక్ ఛార్జీ చెల్లించాలి

జగిత్యాల అర్బన్ : దొంగతనాలు పెరుగుతుండటంతో ఇంట్లో విలువైన వస్తువులు దాచుకోవడానికి ప్రజలు భయపడుతున్నారు. సురక్షితమైన బ్యాంకు లాకర్ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఆభరణాలు, విలువైన వస్తువులు, పత్రాలను బ్యాంక్ లాకర్‌లో దాచుకుంటున్నారు. లాకర్ కేటాయించేటప్పుడు ఖాతాదారులకు బ్యాంకు అధికారులు ఒక తాళం చెవి ఇస్తారు. మరొక తాళం చెవి అకౌంటెంట్, బ్యాంక్ మేనేజర్‌ల వద్ద ఉంటుంది. ఈ రెండు తాళం చెవులు ఉంటే తప్ప లాకర్ ఓపెన్ కాదు. అయితే బ్యాంక్ అధికారులు ఇచ్చిన తాళం చెవి పోతే కొత్త తాళం చెవి కోసం ఏమి చేయాలని చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. లాకర్ కీ పోతే ఎలా పొందాలనే సమాచారం 'మీకోసం'...

ఖాతాదారుడిదే బాధ్యత...

బ్యాంక్ లాకర్‌లో ఉండే వస్తువులను క్రమ పద్ధతిలో పెట్టుకోవడం, లాకర్ తాళం చెవి జాగ్రత్తగా భద్రపరుచుకోవడం ఖాతాదారుడి బాధ్యత. పొరపాటున వల్ల లాకర్ తాళం పోయినప్పుడు, లాకర్‌లోని వస్తువులు పోతే అందుకు బ్యాంక్ ఎలాంటి బాధ్యత తీసుకోదు. లాకర్ కేటాయింపునకు సంబంధించిన ఒప్పంద పత్రాల్లోనే ఈ విషయం స్పష్టంగా ఉంటుంది.



లాకర్ బుక్‌లో సంతకం...

లాకర్ ఓపెన్ చేసే ప్రతిసారి ఖాతాదారుడు బ్యాంక్ లాకర్ బుక్‌లో సంతకం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బంది వచ్చి తమ వద్ద ఉన్న తాళం చెవి, ఖాతాదారుడి వద్ద ఉన్న తాళం చెవితో లాకర్‌ను ఓపెన్ చేస్తారు. ఇలా రెండు కీలు ఉపయోగిస్తేనే లాకర్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ పోయిన లాకర్ కీ ఎవరైనా తస్కరించిన సందర్భంలో దొరికిన వ్యక్తిని గమనించకుండా ఏమరపాటుగా బ్యాంక్ సిబ్బంది ఖాతాదారుడి పూర్తి వివరాలు చెక్ చేయకుండా ఓపెన్ చేస్తే అందుకు బ్యాంక్ అధికారుల బాధ్యత ఉండదు. ఒక ఖాతా లాకర్‌కు ఇద్దరు, ముగ్గురు వరకు మాత్రమే లాకర్ తెరిచే సభ్యులుగా అధికారులు అనుమతిస్తారు. ముందుగా లాకర్ కీ పోయిన వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులకు తెలియజేయాలి. దీంతో ఆ లాకర్‌ను ఇక ఎవరు ఆపరేట్ చేయకుండా తగు చర్యలు చేపడుతారు. తాళం చెవి పోయిన విషయాన్ని బ్యాంక్‌కు తెలియజేసే సమయంలో మీ లాకర్ నెంబర్ లేదా కీ నెంబర్‌లను తెలియజేయాల్సి ఉంటుంది.



కొత్త తాళం చెవి కోసం రుసుం చెల్లించాలి...

ఖాతాదారుడు తన లాకర్ కీ పోయిన విషయాన్నిరాతపూర్వకంగా బ్యాంక్‌కు తెలియజేయగానే, బ్యాంక్ సిబ్బంది లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపించి ఖాతాదారుడి సమక్షంలోనే లాకర్ బ్రేక్ చేసి ఓపెన్ చేస్తారు. తర్వాత మరో తాళం చెవి ఇస్తారు. ఇందుకోసం ఆయా బ్యాంక్‌లను బట్టి రూ.250 నుంచి 1200 వరకు జరిమానా, సర్వీస్ ఛార్జీల కింద వసూలు చేస్తాయి. అలాగే లాకర్ బ్రేక్ చేసినందుకు, వచ్చిన వ్యక్తికి ఛార్జీలు, కొత్త తాళం చెవి ఇచ్చినందులకు మొత్తం కలిపి రూ.3 వేల వరకు ఖర్చవుతుంది. ఇదంతా జరుగడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి లాకర్ తీసుకున్న వారు కీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

లాకర్ బ్రేక్ చేయాలంటే రుసుము చెల్లించాలి...
● గాజంగి వేణు, సహకార సంఘం బ్యాంక్ సీఈవో, జగిత్యాల



ఖాతాదారులకు కేటాయించిన కీ పోయినప్పుడు మళ్లీ కొత్త కీ కావాలంటే ముందుగా లాకర్ బ్రేక్ చేయాలి. ఇందుకోసం బ్యాంకుకు సమచారం ఇస్తే వారు లాకర్ తయారు చేసిన కంపెనీ ప్రతినిధిని పిలిపిస్తారు. ఖాతాదారుడి సమక్షంలో లాకర్ బ్రేక్ చేసి, మరో నూతన కీ అందజేస్తారు. లాకర్ కీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండటం ఉత్తమం.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)


1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253



దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816

మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:
ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలి
● ఆకుల సత్యం, టీఎన్‌జీవోల సంఘం జగిత్యాల జిల్లా కమిటీ సభ్యుడు

జగిత్యాల టౌన్ : వైద్య ఆరోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, వైద్యులకు, సిబ్బందికి ఆరోగ్య కార్డులు జారీ చేయాలి. ఆగస్టు నుంచి వైద్య విధాన పరిషత్ ప్రత్యేక సంస్థగా కొనసాగడంతో వేతనాలను ట్రెజరీ ద్వారా చెల్లించడం లేదు. ప్రతి నెల జీతాలు ఆలస్యంగా వస్తున్నందున ఇబ్బందులు పడుతున్నాం. మొదటి తారీఖునే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. బ్రిటీష్ కాలం నాటి సర్వీస్ రూల్స్ మార్చాలి. వైద్య, విద్య పరిషత్‌లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించాలి.



ఉద్యోగి వాయిస్

సూరంపేట చెరువుకు ఎల్లంపెల్లి నుంచి నీరు

● ఎత్తిపోతలతో మెట్ట ప్రాంతాలకు వరం

● 5న ఎంపీ కవితతో జగిత్యాలలో సమీక్ష

● వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు సాగు, తాగు నీటిని అందించేందుకు ఎల్లంపెల్లి నుంచి సూరమ్మ చెరువకు నీటిని నింపే కార్యక్రమం చేపట్టబోతున్నామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. జగిత్యాలలోని కాడా గెస్ట్‌హౌస్‌లో మేడిపల్లి, కథలాపూర్ మండల టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, రైతు ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాడన్నారు. సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనతో ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీకి నీటిని మళ్లించేందుకు కార్యక్రమం చేపట్టబోతున్నారన్నారు. ఈ నెల 10న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి కథలాపూర్, మేడిపల్లి మండ లాల నుంచి 10 వేల మంది రైతులను తరలిస్తున్నామన్నారు. ఈ నెల 5న నిజామాబాద్ ఎంపీ కవిత ఆధ్వర్యంలో జగిత్యాలలో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసున్నామన్నారు. సెప్టెంబర్ మూడవ వారంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ పార్థసారధి, మార్క్‌ఫెడ్ చైర్మన్ బాపురెడ్డితో పాటు ఎమ్మెల్యేల బృందం జర్మనీ పర్యటిస్తుందన్నారు. ఇప్పటికే విత్తనోత్పత్తిపై ఒప్పందం కుదిరిందని, యూరప్ పరిధిలోకి వచ్చే 27 దేశాలతో మామిడి ప్రాసెసింగ్ యూనిట్‌పై చర్చించబోతున్నామన్నారు.

ఉమ్మడి జిల్లాలో 2.50 లక్షల స్క్వేర్ ఫీట్ల గోదాములు

మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 2.50 లక్షల స్క్వేర్ ఫీట్లతో గోదాముల నిర్మాణం చేపట్టబోతున్నామని మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. జగిత్యాలలో రూ.13 కోట్లతో 5 వేల మెట్రిక్ టన్నుల గోదాములు, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజీ, కోరుట్లలో కూడా రూ.13 కోట్లతో ఇదే తరహాలో గోదాములు నిర్మించనున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, ధర్మపురి సింగిల్ విండో చైర్మన్ బాదినేని రాజేందర్, వల్లంపెల్లి సింగిల్ విండో చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు, మేడిపల్లి జడ్పీటీసీ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా 'షీ టాయిలెట్స్' పనులు

● గడిబురుజు వద్ద రూ. 2 లక్షలతో ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటు

● తీరనున్న మహిళల ఇక్కట్లు



షీటాయిలెట్స్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లు

కోరుట్ల: ఎన్నో ఏళ్ల సమస్య పరిష్కారానికి నోచుకోనుంది. 'అత్యవసర' పరిస్థితుల్లో మహిళలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను తీర్చడానికి మున్సిపల్ అధికారులు ముందుకు వచ్చారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని 13వ వార్డులో గల గడిబురుజు ప్రాంతంలో రెండు 'షీ టాయిలెట్స్' ఏర్పాటు చేయడానికి సన్నహాలు ప్రారంభించారు. నిత్యం వంద సంఖ్యలో మహిళలు సంచరించే ఈ ప్రాంతంలో టాయిలెట్స్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో సంబంధిత మున్సిపల్ అధికారులు రూ. 2 లక్షలతో ప్రత్యేక 'షీ టాయిలెట్స్'ను ఏర్పాటు చేయడానికి పనులను ప్రారంభించారు. మహిళలు 'బయటకు' వెళ్లడానికై ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డులో గడిబురుజు ప్రాంతం ఉండడం, కూరగాయల మార్కెట్ ప్రాంతం కావడంతో పాటు నిత్యం ఆయా పనులను నిమిత్తం అక్కడకు వచ్చే మహిళలకు టాయిలెట్స్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత వార్డు కౌన్సిలర్ బట్టు సునిల్ ప్రతిపాదన మేరకు పట్టణంలో తొలిసారిగా ఆ ఇక్కట్లను తీర్చడానికి 13వ వార్డులో రూ. 2 లక్షలను వెచ్చించి 'షీ టాయిలెట్స్' నిర్మాణాలను చేపట్టారు. సంబంధిత పనులను సైతం శరవేగంగా నిర్వహిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే 'షీ టాయిలెట్స్'ను ప్రారంభించి మహిళలకు తగిన సౌకర్యం కల్పించనున్నారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి నెలకొన్న సమస్య త్వరలోనే పరిష్కారానికి నోచుకోనుంది.

మరిన్ని చోట్ల ఏర్పాటు చేయిస్తాం...



పదమూడో వార్డుతో పాటు పట్టణంలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో 'షీ టాయిలెట్స్'ను ఏర్పాటు చేస్తాం. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సైతం పంపించాం. మహిళలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను తీర్చడానికి 'షీ టాయిలెట్స్' సకాలంలో ఉపయోగపడనున్నాయి. పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించడానికి చర్యలు చేపడుతున్నాం.

- మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, కోరుట్ల

ప్రజలను కష్టాలను తీరుస్తున్నాం..



పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చడానికి ప్రత్యేకచర్యలు చేపడుతున్నాం. ఇలాంటి సమస్య ఎప్పటి నుంచో నెలకొంటోంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అనుగుణంగా అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించడానికి మరింత కృషి చేస్తాం.

- మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్

ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం...



పదమూడో వార్డులో ఎన్నో ఏళ్లగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అధికారులు 'షీ టాయిలెట్స్'ను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంతో త్వరలోనే సమస్య పరిష్కారం కానుంది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కమిషనర్ వాణిరెడ్డి, చైర్మన్ వేణుగోపాల్‌కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

- బట్టు సునిల్, 13వ వార్డు కౌన్సిలర్

జగిత్యాలలో బీజేపీ రాజ్యం రావాలి

● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు



బీజీపీలో చేరుతున్న నాయకులు

జగిత్యాల టౌన్ : మూడు నెలలకోసారి సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలపై తీర్మానాలు చేసి దేశం గురించి చర్చిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, రానున్న రోజుల్లో జగిత్యాల జిల్లాలో బీజేపీ రాజ్యం రావాలని జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్‌రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో గురువారం జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీధర్‌రావు మాట్లాడారు. కార్యకర్తలను ముందుకు నడిపించే ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. 30 నుంచి 35 సంవత్సరాల పాటు పార్టీ కోసం సేవ చేసిన నరేంద్ర మోడీ కార్యకర్తల నుంచే ప్రధాన మంత్రి అయ్యాడని, కష్టపడి పని చేసిన వారికి బీజేపీలో మంచి గుర్తింపు ఉంటుందని వివరించారు. దేశంలో 11 కోట్ల సభ్యత్వాలు ఉన్న పార్టీని నడిపించే సత్తా నరేంద్ర మోడీకే దక్కిం దని వివరించారు. అవినీతి అంతం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమైందని, ఇదే స్ఫూర్తితో అవినీతి రహిత పాలనను రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్నాయని వివరిం చారు. రాష్ట్రంలో రైతులు మూడేళ్ల పాలన లో 3 వేల మంది ఆత్మ హత్యల కు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో రా నున్న రోజుల్లో పార్టీని బూత్ స్థాయి నుంచే బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, బీజేపీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ దుగ్యాల ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదుగంటి రవీందర్ రెడ్డి, వూట్కూరి అశోక్ రెడ్డి, కన్నం అంజయ్య, లింగంపెల్లి శంకర్, నిర్మల్ మాజీ మేయర్ భూమయ్య, రాష్ట్ర కార్యదర్శి పూదరి అరుణ, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కట్కం సునీల్ రావు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, నాయ కులు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాన్ నెంబర్ లేకున్నా పదవీ విరమణ ప్రయోజనాలు

జగిత్యాల టౌన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలో ఉన్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులు పదవీ విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారని తెలంగాణ పెన్షనర్ల కేంద్ర సంఘం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. పాన్ నెంబర్ పొందని వారు రిటైరైనా, మరణించినా, రాజీనామా చేసినా వారి పదవి విరమణ ప్రయోజనాలు పొందడానికి ట్రెజరీ శాఖ డిస్బర్స్‌మెంట్ అధికారికి పదవి విరమణ ఉత్తర్వుల ప్రతి, మరణించిన వారు వారి వారసులు మరణ ధ్రువీకరణ ప్రతి, సర్వీసు పుస్తకం ప్రకారం నామినీ వివరాలు, వారసత్వ ధృవపత్రం, బ్యాంకు ఖాతా వివరాలు, టీఎస్ ఫైనాన్షియల్ కోడ్ ప్రకారం ఇండిమ్నిటీ బాండ్ సమ ర్పించాలని, ఉద్యోగుల వాటాకు మ్యాచింగ్ గ్రాంట్‌ను కలిపి 8.5వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు.

భూమి అమ్ముతామని మోసం

● మహిళపై కేసు నమోదు

జగిత్యాల టౌన్ : భూమిని అమ్ముతామని మోసం చేసిన కేసులో ఒకరిపై జగిత్యాల పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన అజీజా బేగం అనే మహిళ 2015లో హనుమాన్‌వాడకు చెందిన ఆడెపు శైలజ వద్ద రెండు గుంటల భూమిని కొనుగోలు చేసింది. రూ. 5.90లక్షలు చెల్లించి వాయిదా పద్ధతిలో మిగతా డబ్బులు చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే శైలజ తన భూమిని వేరే వారికి విక్రయించారు. డబ్బులు తిరిగి చెల్లించమని అజీజా బేగం కోరడంతో చంపుతామని బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీంతో శైలజపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ప్రజలు పేర్కొన్నారు.

వేతనాలు పెంచాలని ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం

గొల్లపల్లి : గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తాత్కాలిక ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రంను ప్రిన్సిపాల్‌కు అందజేశారు. జీతాలు తక్కువగా ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో అస్మాత్ సుల్తానా, ప్రియాంక, రాజయ్య, గంగానర్సయ్య, రమేష్ నాయక్, ఎం.డీ రఫీ, రవీంధర్, అన్నపూర్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

-మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్

గొల్లపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం పథకంలో ఈ నెల 15లోపు నిర్ధేశించిన మేరకు మొక్కలు నాటి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని హరితహారం మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ ఆదేశించారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, ఉపాధి సిబ్బంది, కార్యదర్శులతో హరితహారంపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో మండలంలో ఇప్పటి వరకు 25% మేర మొక్కలు నాటడంతో ఇతర మండలాల కంటే పూర్తిగా వెనకబడి ఉన్నట్లేనని పేర్కొన్నారు. 8లోపు వంద శాతం గుంతలు తవ్వి వర్షాలు కురిస్తే మొక్కలు నాటాలని, లేని యెడల అవే మొక్కలను ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్సయ్య, ఎంఈవో జమునాదేవి, ఏపీవో అనిల్ , సూపర్‌వైజర్ మణెమ్మ, సీహెచ్‌వో జాయ్ పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

ఇంటింటా మొక్కలు నాటి హరిత తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావులు పేర్కొన్నారు. వెంగళాయిపేటలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి ఆరు మొక్కలను పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. మండంలో 10 లక్షల 40వేల మొక్కలు నాటే లక్ష్యంగా ఉందన్నారు.కార్యక్రమంలో సర్పంచి సాగి స్వప్నశ్రీనివాస్ రావు, ఎంపీటీసీ ఆత్మకూరి చంద్రయ్య, కార్యదర్శి చారి, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



గొల్లపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



పెగడపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

బుగ్గారంలో..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు జోగినిపెల్లి సుశేందర్ కోరారు. మండల కేంద్రంలో గురువారం మూడో విడతలో భాగంగా ప్రతి ఇంటికి ఐదు మొక్కలు నాటాలని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు టీఆర్ఎస్ నాయకులు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శరత్, పీఏసీఎస్ డైరెక్టర్ పొన్నం సత్తయ్య, వీఆర్‌వో అశోక్, వార్డు సభ్యులు పొన్నం శంకర్, టీఆర్ఎస్ నాయకులు తుడిచెర్ల విజయ్, బొడ్డు రవి తదితరులు పాల్గొన్నారు.

అమరణ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

కొడిమ్యాల: కరీంనగర్ మాజీ ఎంపీ పొన్న ప్రభాకర్ ఈనెల 5న తలపెట్టిన అమరణ దీక్షను ప్రజలు విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట గురువారం మండల కాంగ్రెస్ నాయకుడు అనుమండ్ల రఘు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, ముత్యం శంకర్‌గౌడ్, ముమ్మాడి స్వామి, గాజుల అజయ్‌గౌడ్, కొత్తూరి స్వామి, బండి లక్ష్మీరాజం, రాచకొండ చంద్రమొహన్, మొగిలి నర్సయ్య, పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

గొల్లపల్లి : రాబోవు పది రోజుల్లో ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్ విప్, కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో చేపట్టనున్న జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల రవీంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో టీఆర్ఎస్‌వీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు బోయపోతు గంగాధర్, యూత్ నాయకులు భోనగిరి వెంకటేష్, కొక్కుల శ్రీనివాస్, క్యాస సతీష్, చెవులమద్ది వినోద్, ముల్కాల వెంకటేష్, మారంపెల్లి రఘు, బండారి శ్రీనివాస్, ఎం.డీ హాఫీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో ఘనంగా రాఖీ వేడుకలు

కొడిమ్యాల: మండలంలోని చెప్యాల పాఠశాలలో గురువారం ఆర్ఎస్సెస్, ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ముందస్తుగా గురువారం విద్యార్థులకు రాఖీలను కట్టారు. కొడిమ్యాల, తిప్పయ్యపల్లి, తిర్మాలాపూర్, కోనాపూర్, సండ్రల్లపల్లిలోని కస్తూరిబా పాఠశాలల్లో పాఠశాలల్లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆరెస్సెస్ మల్యాల ఖండ ధర్మజాగరణ ప్రముఖ్ కంచర్ల గంగాచారి, ఛత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు మందల గోపాల్‌రెడ్డి, చెప్యాల ఉప సర్పంచ్ ఎల్లయ్య, పిట్టల శ్రీనివాస్, సభ్యులు తిరుపతిరావు, శేఖర్, అనిల్, దేవెందర్, కొండల్‌రావు, మహేష్, అంజయ్య, వినోద్, రాకేష్, హెచ్ఎంలు, పీడీ బన్సీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘాభివృద్ధి కోసం కృషి చేయాలి

ధర్మపురి: స్వర్ణకార సంఘాభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజయ్య, మారుతి కోరారు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు రమేష్, ప్రధా న కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు వెంకటేశం, కోశాధి కారి హరికృష్ణచే గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. జాతీయ స్థాయిలో 69 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరచిన ధర్మపురికి చెందిన రంగు విపంచి స్వాప్నికను సన్మానించారు. ఆపద సమయంలో రక్తదానం చేసిన స్వర్ణ కారులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గంగాధర్, లక్ష్మినరహరి, శ్రీహరి, శ్రీనివాస్, 200 మంది స్వర్ణకారులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ నిరాహార దీక్ష

ధర్మపురి: గురువారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీ క్ష చేపట్టారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజమల్లయ్య ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు భువనేశ్వర్, గౌరవ అధ్యక్షులు పోచయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ఏఐఎస్‌బీ ఉపాధ్యక్షులు ఇంద్రకరణ్, అంబేడ్కర్ యువ జన సంఘాల కార్యదర్శి నరేష్, ప్రభాకర్, వెంకట్ పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష గురువారం కొనసాగింది. నాయకులు స్వామి, గంగయ్య, రమేష్, అంజయ్య, చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు. వీరికి కాంగ్రెస్ నాయకులు రఘు, మల్లిఖార్జున్‌రెడ్డి, నారాయణగౌడ్, శంకర్‌గౌడ్, స్వామి సంఘీబావం ప్రకటించారు.

గొల్లపల్లిలో..

ఎస్సీ వర్గీకరణకు డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కట్ట శివ దీక్షకు మద్దతు తెలిపి కొద్దిసేపు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలోమండల అధ్యక్షుడు శ్రీనివాస్ హన్మాండ్లు, గంగాధర్, బాబు, మల్లయ్య, స్వామి, కొమురయ్య, నవీన్, విజయ్, రఘు, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు గౌతమ్, బేడబుడిగ జంగాల డివిజన్ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకకున్న బీజేపీ నాయకులు

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామిని గురువారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు తదితరులు దర్శించుకున్నారు. శ్రీస్వామివారి సన్నిదిలో పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జిలతో పాటు మండల బీజేపీ అధ్యక్షుడు మల్యాల గణేష్, మురళీ, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

నులి పురుగుల నివారణపై శిక్షణ

కొడిమ్యాల: కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వంశీకృష్ణ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశావర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యుడు రాజ్ కుమార్, సీహెచ్‌వో నర్సయ్య, సూపర్‌వైజర్లు జగదీశ్వర్, శ్యామల, సులోచన పాల్గొన్నారు.

బేకరి యజమాని నిజాయితీ

మల్యాల: బేకరిలో పలు వస్తువులు కొనుగోలు చేసి అందులో పర్స్, సెల్‌ఫోన్ మరచిపోయిన దంపతులకు బేకరి యజమాని వాటిని అందించి నిజాయితీ చాటుకున్నారు. మల్యాల అంగడిబజార్ సమీపంలో గల శ్రీమహాలక్ష్మీ బేకరిలో మండలంలోని తక్కళ్ళపెల్లికి చెందిన దుంపెట మహేష్ దంపతులు గురువారం బేకరిలో పలు వాటిని కొనుగోలు చేశాడు. అయితే పర్స్‌ను అక్కడే వారు మరచిపోవడంతో బేకరి యాజమాని ఉమేష్ వివరాలు తెలుసుకుని పర్స్‌ను వారికి అందించాడు. పర్స్‌లో 5వేల నగదు, సెల్‌ఫోన్ తదితర వస్తువులు ఉన్నాయి. ఉమేష్ నిజాయితీని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

రామన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల: మండలంలోని రామన్నపేటలో స్థానిక యంగ్‌స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. సర్పంచి వకుళాభరణం అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ మల్లారెడ్డి, యూత్ నాయకులు బొడిగె సురేష్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పాలనలో అన్నీ వైఫల్యాలే

పెగడపల్లి: మూడేళ్ళ టీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని టీడీపీ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ విమర్శించారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు సురకంటి రాఘవరెడ్డి, కుంచె మల్లయ్య, పొనగంటి రాజయ్య, ఐలయ్య, సామనాయక్, గడ్డం గంగారెడ్డి, బొమ్మెన స్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించండి

బుగ్గారం: మండల కేంద్రంలోని యువకులు గురువారం రోజున కటారి చంద్రశేఖర్ రావుని కలిసి నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో నడిపిస్తున్న గ్రంథాలయానికి శాశ్వత భవనము లేక పాఠకులు ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని, నూతన మండల కేంద్రంగా ఏర్పడిన బుగ్గారంలో శాశ్వత భవనం నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. గ్రంథాలయ చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ చీఫ్‌విప్ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత భవననిర్మాణానికి చొరవ తీసుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మసర్తి జీవన్, ముస్లిం సంఘ మండల అధ్యక్షులు రహమాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్రమాలిక్, వార్డు సభ్యులు నగునూరి నర్సాగౌడ్, సుంకం ప్రశాంత్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న యువకులు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

పెగడపల్లి: మండలంలోని వెంగళాయిపేటలో గురువారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగాయి. గ్రామంలోని శివాంజనేయస్వామి ఆలయంలో గురువారం ఏకాదశిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ తోడల్లుడు సాగి అశోక్ రావు దంపతులతో పాటు గ్రామానికి చెందిన మరో ఐదు కుటుంబాలకు చెందిన దంపతులు పాల్గొని సత్యనారాయణస్వామి వ్రతాలు జరుపుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులందరికి అశోక్ రావు దంపతులు అన్నదానం చేశారు. సామూహిక వ్రతాల సందర్భంగా జడ్పీటీసీ గజ్జెల వసంతస్వామి, సర్పంచి సాగి స్వప్నశ్రీనివాస్ రావు, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు, ఎంపీటీసీ ఆత్మకూరి చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ తోట మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సాగి సంజీవరావు, సాగి రాంచందర్ రావు, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరం

ధర్మపురి: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరమని ధర్మపురి సర్పంచ్ సంగి సత్యమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలను మూడో అంగన్‌వాడి కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో శుక్రవారం గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలోనే పౌష్ఠికాహారం, రోగ నిరోధక శక్తి లభిస్తుందన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రు పాలు ఇవ్వాలన్నారు. పిల్లలకు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇవ్వాలని కోరారు. సీడీపీవో అరుణ, ఏసీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ రాధిక కలిసి గృహ సందర్శన జరిపి బాలింతలకు తల్లి పాలు, పౌష్టికాహారం గురించి వివరించారు. కార్య క్రమంలో ఎంపీటీసీ అనంతుల విజయలక్ష్మి, వార్డు సభ్యురాలు వీర వేని నాగలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్త వి. రమాదేవి, ఏఎన్ఎం సునీ త, ఆశా వర్కర్ రమ్య పాల్గొన్నారు.



తల్లి పాల వారోత్సవాల ప్రత్యేక సమావేశం

ఆదర్శవంతంగా మెట్‌పల్లి డివిజన్

● సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖ్ అలీ



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ

మెట్‌పల్లి: రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మెట్‌పల్లి డివిజన్‌ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని మెట్‌ఎల్లి సబ్ కలెక్టర్, జగిత్యాల ఇన్‌చార్జీ జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖ్ అలీ అన్నారు. గురువారం పట ణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లోనే తొలిసారిగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో 'ఈ - ఆఫీస్' విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా మన్నారు. కార్యాలయంలో కాగిత రహిత సేవలను అందించడానికి ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించామన్నారు. ఉద్యోగులు, సిబ్బందికి నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఇదే విధంగా డివిజన్‌లోని అన్ని రెవెన్యూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో 'ఈ ఆఫీస్' విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే కొద్ది రోజుల్లోనే జిల్లా అంతట ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేయాలన్న యోచనతో ఉన్నామన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ తదితర దరఖాస్తులను త్వరితగతంగా పరిష్కరిస్తున్నా మన్నారు. డివిజన్‌లో గత ఆర్థిక సంవత్సరం కల్యాణ లక్ష్మీ పథకం కింద 565 దరఖాస్తులు వచ్చాయన్నారు. షాదీ ముబారక్ పథకం కింద గత ఏప్రిల్ మాసం నుంచి 93 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ రికార్డుల పరిశీలన జరుగుతోందని తెలిపారు. పరిశీలనలో 1,53,453 రెవెన్యూ రికార్డులను సవరణ జరపాలని గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో 1,35,000 సవర ణలు త్వరితగతంగా చేసే అవకాశాలున్నాయన్నారు. జమీన్ బందీ కార్యక్రమం కింద డివిజన్‌లో 8055 దర ఖాస్తులు రాగా అన్ని దరఖాస్తులను పరిశీలించడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగం గా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ శివారులో వాటర్ ట్రీట్‌మెంట్ పనులను వేగవంతంగా జరుపు తున్నామన్నారు. ఈ ఏడాది చివరి నాటికి జిల్లాలోని అన్ని గ్రామాల వాటర్‌ట్యాంకులకు మిషన్ భగీరథ నీటిని పంపిణీ చేయడానికి అనుగుణంగా పనులను చేస్తున్నామన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో 44 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 13 లక్షల మొక్కలు నాటామన్నారు. మరో 16 లక్షల మొక్కలను నాటడానికి గుంతలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వర్షం లేని పరిస్థితుల వల్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడంలో జాప్యం ఏర్పడుతోందన్నారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో జాతీయ రహదారికి ఇరువైపుల గల టేలాలు, షెడ్డులు తదితర ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. అదే విధంగా రహదారికి ఇరువైపుల కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించామన్నారు. మెట్‌పల్లి, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంలో కంటే అత్యధికంగా గత రెండు నెలలుగా ప్రసావాలను నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలను ప్రోత్సాహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోమరిన్ని మెరుగైన వసతులు కల్పించి ప్రసవాల సంఖ్యను మరింత పెంచుతామన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి పట ్టణాల్లో జాతీయ రహదారిపై గల పలు విగ్రహాలను తొలగించడానికి యోచిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథ కాలు ప్రజలకు సక్రమంగా అందడానికి అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. 'ఈ ఆఫీస్' విధానాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్‌పల్లి: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న వార్షిక మరమ్మత్తుల కారణంగా ఈ నెల 5న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని మెట్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈ భూమేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 5న ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెట్‌పల్లి పట్టణంతో పాటు వెంకట్రావుపేట, రేగుంట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి: మండలంలోని మారుతినగర్ మైదానంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న పలు క్రీడాపోటీలను సద్వినియోగించుకోవాలని మెట్‌పల్లి స్టూడెంట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. 5న మారుతినగర్‌లో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తు న్నా మని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు శ్రీనివాస్ సెల్ నంబర్ 7997871738 లేదా, రిటైర్డ్ క్రీడాపోధ్యాయుడు ఆల్ రౌండర్ గంగా దర్ సెల్ నంబర్ 9963151568కు కాల్ చేసి సమాచారం పొంద వచ్చున్నారు.

జగ్గసాగర్‌లో జోరుగా హరితహారం

మెట్‌పల్లి: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో గురువారం హరితహారం కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. టీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి నీటిని పోశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాకూరి వెంకటేశ్, అరుణ్, ఆంజనేయులు, రవితేజ, రణధీర్, రమేశ్ పాల్గొన్నారు.

చౌలమద్దిలో తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి: మండలంలోని చౌలమద్ది గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వ హించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసాల లక్ష్మీ, అంగన్‌వాడీలు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపాలి

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ సహకార సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సంబంధిత శాఖ అధికారులు పరిశీలన జరిపి చర్యలు చేపట్టాలని చెరుకు ఉత్పత్తిదారుల సం ఘం మాజీ అధ్యక్షుడు సురకంటి లింగారెడ్డి గురువారం డిమాండ్ చేశారు. గత రబీ సీజన్‌లో కొనుగోలు చేసిన వరి ధాన్యంలో రావా ల్సిన కమీషన్ డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆరోపించారు. సంబంధిత డబ్బుల పంపిణీలో అవకతవకలు జరిగినట్లు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తహసీల్దార్ ఎదుట పలువురి బైండోవర్



బైండోవర్ చేసిన ఎక్సైజ్ అధికారులు

మెట్‌పల్లి: మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులను గుడుంబా ఆధారిత పునరావాస పథకంలో ఎంపికవగా మెట్‌పల్లి తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి ఎదుట గురువారం ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. మెట్‌పల్లికి చెం దిన లలిత, పరశురాములు, పద్మ, హరీశ్, శ్రీకాంత్, సాయిలు, గంగ, సాయితేజ, లింగమ్మ, రాజం, రాజేశ్వర్, మాదమ్మ, మెట చిటా పూర్ గ్రామానికి చెందిన ఒడ్డయ్య, లక్ష్మీలను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్, ఎస్ ఐలు రాములు, చిరంజీవితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి: పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, విచారణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అందె గంగాదర్, బొర్రొళ్ల గంగారాం, నారె శ్రీకాంత్, పట్నం శేఖర్, నాయకులు రైసోద్దిన్, అఫీస్, అశోక్, రాజయ్య, హన్మాండ్లుతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



స్ప్రేపనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ ఉమారాణి

● మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి

మెట్‌పల్లి: పట్టణంలో దోమల నివారణకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి అన్నారు. గురు వారం పట్టణంలోని పదో వార్డులోని మురికి కాలువలు, నీటి నిలువ ప్రాంతాల్లో దోమల నివారణకు మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఫినాయిల్ స్ప్రే పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో దోమల నివారణకు స్ప్రే పనులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు నాగేశ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో అగ్ని ప్రమాదం

మెట్‌పల్లి: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గురువారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో ఫంక్షన్ హాల్‌లోని పలు దుస్తులు, సీలింగ్ ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, కార్పెట్లు, సోఫాసెట్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.4.5 లక్షలు సామగ్రి దగ్ధమైనట్లు నిర్వాహకులు తెలిపారు.



దగ్ధమైన వస్తువులు

బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం..



నియామక పత్రం అందిస్తున్న కృష్ణమూర్తి

● తెలంగాణ బీసీ యువజన వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి కృష్ణమూర్తి

మెట్‌పల్లి: జిల్లాలో బీసీ యుజవన సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ బీసీ యువజన వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి కృష్ణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలో టీబీసీ జేఏసీ మెట్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన పోతుగంటి కృష్ణను నియమిస్తూ జారీ చేసిన పత్రాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘాన్ని మరింత బలో పేతం చేయడానికి నూతన నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మనోజ్, సునిల్, రాజు, అజీ మ్, శ్రీకాంత్, హరీశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

భూమి ఇప్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్థులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ఇబ్రహీంపట్నంకు చెందిన పలువురు విశ్వబ్రాహమణులు ధర్నా నిర్వహించారు. గతంలో తమ కుల సంఘానికి ప్రభుత్వం 25 ఎకాల భూమిని పంపిణీ చేసి పట్టాలను అందించిందని గుర్తు చేశా రు. సంబంధిత స్థలం గురించి పలు మార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం సదరు భూమిలో మొక్కలు నాటేందుకు ప్రయత్నస్తూ భూములను లాక్కోవడానిక ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు చర్యలు చేపట్టి భూములు ఇప్పించాలని కోరారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్‌కి వినతి ఎత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు లింబాద్రి, మురళీదర్, వెంకట్రాములు, వెంకట నర్సయ్య, గోపాల్, నర్సయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం నాయకులు గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండ యుగేందర్, నాయకులు కంతి రమేశ్, సతీశ్, నాగేశ్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలి

● ఇంటర్ నోడల్ అధికారి మనోహార్

జగిత్యాల అర్బన్: మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి మనోహర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనిధి బాలికల జూనియర్ కళాశాలలో గురువారం హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించిన ర్యాలీని నోడల్ అధికారి మనోహార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని, అలాంటి మొక్కలను పెద్ద ఎత్తున నాటాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాడెంట్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, డైరెక్టర్ సప్తగిరి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో...

జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్‌లో గల ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాకర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా గురువారం మొక్కలను నాటారు. గ్రౌండ్‌లో సభ్యులంతా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. మొక్కలకు నీరందించేందుకు గాను పైప్ బెండిల్‌ను కళాశాల అధ్యాపకులు రాధకిషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

విద్యార్థులకు మొక్కలను అందజేయాలి

జగిత్యాల ఆర్డీవో నరేందర్

జగిత్యాల టౌన్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక్కో మొక్క చొప్పున అందజేసేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని జగిత్యాల ఆర్డీవో నరేందర్ అన్నారు.

గురువారం బల్దియా కార్యాలయ సమావేశ మందిరంలో హరితహారం కార్యాచరణపై పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమానులు విధిగా తమ పాఠశాల ఆవరణతో పాటు సమీపంలో ఉన్న రోడ్ల పక్కన విధిగా మొక్కలు నాటాలని ఆదేశాలు జారీ చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి

జగిత్యాల టౌన్ : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపవైద్యాధికారి జైపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, ధరూర్, శంఖులపల్లి, హన్మాజీపేట గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతపై అంగన్‌వాడీల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. తల్లులకు పౌష్టికాహారంతో పాటు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శైలజ, పుష్ప, కళావతి, కొలుగూరి జలజ, శీలం సురేందర్, రాజశ్రీ, మంజూల, వైస్ ఎంపీపీ గంగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తల్లులకు పండ్లు అందజేస్తున్న జైపాల్ రెడ్డి

తల్లిపాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మమత

సారంగాపూర్ : మండలంలోని పెంబట్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్రుపాల వల్ల కలిగే ప్రయోజనంపై వివరించారు. అలాగే గర్భిణీలకు కేసీఆర్ కిట్‌పై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, డీటీ శ్రీనివాస్, గంగారెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు పెట్టాలి

జగిత్యాల టౌన్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ మహిళా సమాఖ్య జాతీయ అధికార ప్రతినిధి శ్రీరాం రాజక్క అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరుతూ జగిత్యాల మండల ఇన్‌ఛార్జి దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారం ఆరవ రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాదిగ మహిళా సమాఖ్య సభ్యులు సంఘీభావం తెలిపారు. అలాగే బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాక లక్ష్మణ్, శనిగరపు కాంత, సతీష్, మొండవ్వ, లత, జమున, నర్సవ్వ, శంకర్, లచ్చుమ్మ, లక్ష్మి, జల తదితరులు పాల్గొన్నారు.



స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

నృసింహస్వామికి వరదపాశం

బీర్‌పూర్ : ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే ఏకాదశి రోజున పెద్దగుట్ట నృసింహాస్వామికి వరదపాశం పోయడం ఆనవాయితీలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల పెద్దగుట్టపై కొలువై వెలసిన పెద్దగుట్ట నృసింహాస్వామికి వరదపాషం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టపై వెలసిన స్వామి వారికి పలు విధములైన తీపి పదార్థాలతో నైవేద్యం వండి పాయసంగా పోసి అభిషేకించారు. స్వామి వారికి పోసిన వరదపాశం ఏ విధంగా వరదగా పారుతుందో అదే విధంగా మండలంలో భారీగా వర్షాలు కురిసిపంటలు భాగా పండాలని మండల ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆలయ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు మసర్తి జెమునరమేష్, గోనె రమణరావు, అర్చకులు సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ : తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పథకాలపై జిల్లా కేంద్రానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్న కరపత్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ శరత్ ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదిన జంబిగద్దె ప్రాంతంలో ఉన్న అరుణ హాస్పిటల్‌లో పోటీలు నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో శ్యాం ప్రకాశ్, ఆర్డీవో నరేందర్ పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న పశు వైద్యాధికారులు

సారంగాపూర్ : ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలను లబ్ధిదారులు అమ్మినట్లయితే సొసైటీ సభ్యులపై, అధ్యక్షులపై చర్యలు తీసుకుని శాఖాపరమైన కేసులు నమోదు చేస్తామని గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల పశువైద్యాధికారులు శిరీషా, రమ్యలు పేర్కొన్నారు. గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని లబ్ధిదారులు తీసుకువెళ్లాల్సిందిగా తెలిపారు. ఇప్పటికే సారంగాపూర్ మండలంలో అర్పపల్లి, రేచపల్లి, పెంబట్ల, నాగునూర్ గ్రామాల్లో మొత్తం 115 యూనిట్లు అందించామని బీర్‌పూర్ మండలంలో కొల్వాయి, మంగేళ, తాళ్ళధర్మారం, బీర్‌పూర్, కండ్లపెల్లి గ్రామాల్లో పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ కె. వసంత పాల్గొన్నారు.

హరితహారం అందరి బాధ్యత

సారంగాపూర్: హరితహారం కార్యక్రమంలో అందరు భాగస్వాములై విరివిగా మొక్కలు నాటాలని పిల్లల వైద్య నిపుణులు, సామాజికవేత్త డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కోనాపూర్, పెంబట్ల గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మినారాయణ, జలపతి, రాజేష్, రంజిత్, మహేష్ పాల్గొన్నారు.

నేడు జమీన్ బందీ

మేడిపల్లి: గతంలో నిర్వహించిన జమీన్ బందీ కార్యక్రమానికి సంబంధించిన పరిష్కార కార్యక్రమం జమీన్‌బందీ శుక్రవారం మండల కేంద్రాంలో నిర్వహిస్తున్నామని తహసీల్దారు వెంకటేష్ తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో దరఖాస్తు చేసుకున్నవారు పరిష్కర పత్రాన్ని పొందాలన్నారు. భూసమస్యలుంటే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, వేములవాడ శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హాజరవుతారని తెలిపారు.

కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కొనసాగుతుంది. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ ప్రభాత్‌సింగ్ ఆధ్వర్యంలో చేపట్టారు. 100 మంది విద్యార్థులకు సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో ఆరిఫ్, మనోహర్, ప్రభు, అర్షద్, నరేందర్, రంజిత్, నవీన్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి

సారంగాపూర్: సిరిసిల్ల సంఘటన బాధితులను పరామర్శించేందుకు నేడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు రమణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని సారంగాపూర్ మండల టీడీపీ బస్సుయాత్రను విజయవంతం చేయాలని అధ్యక్షులు అనంతుల గంగారెడ్డి పిలుపునిచ్చారు.

గంగపుత్రుల సంఘం కార్యవర్గం

జగిత్యాల టౌన్: పట్టణంలోని గంగపుత్ర సంఘ భవనంలో గురవారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షునిగా నరేష్, సత్యనారాయణ, ప్రవీణ్‌లను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నాచుపల్లి గంగారాం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన కార్యదర్శిగా శంకర్, అధికార ప్రతినిధిగా రాజేందర్‌లు నియామకం అయ్యారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరుముళ్ల పవన్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ హరితహారం

రాయికల్: కొత్తపేట నాగాలయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ గంగరెడ్డి, చైర్మన్ రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భూమయ్య, సభ్యులు మహిపాల్, అనిల్, హన్మాండ్లు, రమేష్, నరహరి, రామకృష్ణ, స్వామి, గంగాధర్ పాల్గొన్నారు.

బెహరన్‌లో మేడిపల్లి వాసి అత్మహత్య

మేడిపల్లి: బేహరన్‌లో మంచాల గంగ శ్రీనందన్ (20) యువకుడు ఉరివేసుకొని అత్మ హత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనందన్ బేహారన్ దేశంలోని అల్ మొయిద్ క్లీనింగ్ కంపెనీకి ఏప్రిల్‌లో వెళ్లాడు. బుధవారం రాత్రి శ్రీనందన్ రూంలో ఉరి వేసుకొని అత్మహత్య చేసుకున్నాడని కుటుంబీకులకు ఫోన్ ద్వారా తెలిపారని వివరించారు. మృతుడి తండ్రి మంచాల నరేష్ ఆర్‌టీసీ కండక్టరు. అతని కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ఉమ, ఎంపీపీ జమున, సర్పంచ్ రాజాగౌడ్, ఎంపీటీసీ శంకర్ పరమార్శించారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

కోరుట్ల	9440008586
కోరుట్ల రూరల్	9866572490
కథలాపూర్	9989472898

ఆంధ్రజ్యోతి
5★
కోరుట్ల
శుక్రవారం 4 ఆగస్టు 2017
కోరుట్ల, కోరుట్ల రూరల్, కథలాపూర్

మత్తుతో జీవితాలు చిత్తు...

- ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్
- మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

కోరుట్ల: మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తువుతాయని కోరుట్ల ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం కోరుట్ల పశువైద్య కళాశాల ఆవరణలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే కలిగే అనార్థలను వివరించారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, మెట్‌పల్లి ఎక్సైజ్ ఎస్ఐలు చిరంజీవి, రాములు, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, మోసిన్, వెటర్నరీ కళాశాల డీన్ రఘునందన్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ఉచిత కంటి వైద్యశిబిరం


కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న వైద్యులు

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్ ఉన్నత పాఠశాలలో గురువారం అంబారిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. దాదాపు వంద మంది విద్యార్థులను వైద్యులు పరీక్షించారు. ఇందులో 11 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అంజాగౌడ్, హెచ్ఎం శ్రీనివాస్, కంటి వైద్యులు సురేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి వ్రతాలు

కోరుట్ల: పట్టణంలోని జవహర్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశిని పురస్కరించుకొని సామూహిక ఏకాదశి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఒకే రోజు రూ. 50 లక్షల స్త్రీనిధి రుణాలు

కథలాపూర్: మహిళలకు గురువారం స్త్రీనిధి రుణాలు గురువారం ఒకే రోజు రూ. 50 లక్షలు చెల్లించామని ఏపీఎం నర్వారి తెలిపారు. విద్యా, వైద్య అవసరాల కోసం ఈ డబ్బులు ఆసరాగా ఉండేందుకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సీసీలు, వీఓఏలతో సంయుక్తగా తీసుకున్న నిర్ణయం వల్ల ఒక రోజు రూ. 50 లక్షలు ఇవ్వడం సాధ్యమైందన్నారు.

వర్లి ఎమ్మెల్యే షిండేకు సన్మానం

కోరుట్ల: ముంబాయిలోని వర్లి ఎమ్మెల్యే(శివ్‌సేన పార్టీ) సునిల్ షిండేను గురువారం కోరుట్ల పట్టణంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్‌లో జరిగిన ఓ వివాహ కార్యక్రమాన్ని ముగించుకొని, వేములవాడలో దర్శనం చేసుకొని తిరిగి వెళుతున్న ఎమ్మెల్యే సునిల్ షిండే పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్ నివాసంలో కొంత సేపు సేద తీరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్లి ప్రాంతంలో అత్యధికంగా ప్రజలు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారేనని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఆయన వెంట శివసేన పార్టీ అధికార ప్రతినిధి నందు తావుడే, ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు మంతెన రమేశ్‌తో పాటు కోరుట్లకు చెందిన స్థానిక నేతలున్నారు.

బస్సులు ఆపాలని మేనేజర్‌కు వినతి

కోరుట్లరూరల్: మండలంలోని ఎకీన్‌పూర్ నుంచి కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో అవసరమైన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను నిలుపకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. కోరుట్లలో డిపో కార్యాలయంలో మేనేజర్ వెంకటరమణను కలిసి సమస్యను విన్నవించారు. బస్సులను ఆపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

డిగ్రీ పరీక్షా ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సీబీసీఎస్2 సెమిస్టర్ ఫలితాల్లో కోరుట్ల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళా శాలకు చెందిన పలువురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కోడూరి ప్రతిభ, వేముల రమ్య, సోమశెట్టి మధురిమ, సుద్దాల భూలక్ష్మీ, వేముల వందన, మందుల అనూష, పోతుగంటి రచన, కాంబోజి హరిత, అందె శివానీ, కంది రజిని, చిలివేరి సమైక్యత, బోదుకం పవిత్ర, మరిపెల్లి వినీత, మోత్కూరి మహేశ్వరి, మంగి గాయత్రి తదితరులు ప్రతిభ కనబరగా కళాశాల నిర్వాహకులు అభినందించారు.

● ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్షా ఫలి తాల్లో ప్రతిభ కనబరిచారు. బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ విభాగంలో నల్ల రక్షిత 10 జీపీఏ, మెహ విన్ మెహనాజ్‌కు 9.8 జీపీఏ సాధించారు. బీఏ విభాగంలో అయేశ సిద్ధిఖ 9.8 జీపీఏ చొప్పున ఫలితాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శక్కరి వెంకటేశ్వర్, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

కోరుట్లరూరల్: మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య(ఆర్‌బీఎస్‌కే) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మీజిల్స్ - రూబెల్ల టీకాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సుమారు 115 మంది వి ద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సురేంద్ర, రా ధారాణిలు విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్, ఉపాధ్యాయులు హజీరు న్నీషా బేగం, శ్రీనివాస్, శేఖర్ బాబు, మనీషా పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

మెట్‌పల్లి: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద కాంగ్రెస్ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం కొనసాగింది. 188వ రోజు రిలే నిరాహార దీక్షలో నాయకులు ఏలేటి వినోద్‌రెడ్డి, లోక లక్ష్మారెడ్డి, పాలెపు భరత్, పాతూరి సత్యనారాయణరెడ్డి, గాంధారి వంశీ, బత్కూరి రాజేందర్, బెజ్జారపు శ్రీనివాస్, కట్కం చంద్రశేఖర్, బోయిని హన్మాండ్లు, బానాల శ్రీదర్, భూమేశ్వర్, మల్లేశ్ యాదవ్, అక్షయ్, నాగేశ్వర్, ఖాజా సాబ్, రమేశ్, శివకిరణ్, ఎండీ షరిఫోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం అందిస్తున్న చెట్‌పల్లి లక్ష్మణ్

కోరుట్ల: పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ నిర్వహిస్తున్న ప్రైవేటు కళాశాలల నిర్వాహకులపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ ఇంటర్‌మీడియట్ నోడల్ అధికారికి గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు కళాశాలల్లో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కళాశాలల పనితీరు తదితర అంశాలపై ఫిర్యాదు చేశారు. రేకుల షెడ్డులో కళాశాలలను నిర్వహించడం, ఆట స్థలాలు లేకపోవడం, వీడ్కోలు పార్టీల పేరిటా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వెంటనే సదరు కళాశాలలను గుర్తించి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కథలాపూర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని వైస్ ఎంపీపీ లింబాద్రి, సర్పంచ్ పుష్పలు పేర్కొన్నారు. గురువారం సిరికొండలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పుట్టిన బిడ్డకు తల్లి పాలు పోషకాలు ఇస్తుందన్నారు. ఈసందర్భంగా టీచర్లు, ఆయాలు ఉన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

కోరుట్ల: పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆవరణలో శ్రావణ మాసం పురస్కరించుకొని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బెజారపు ఆంజనేయులు, వేదపండితులు చిలుమల సుగుణాచార్యులు, ఆలయ అర్చకులు నవీన్, సుదర్శన ఆచార్యులు, పబ్బోజి సంతోష్‌కుమార్, నాయకులు ఇందూరి ప్రసాద్, బెజ్జారపు శ్రీనివాస్, బెజ్జారపు ఆంజనే యులు, బెజ్జారపు చందు, తునికి భాస్కర్, తునికి శ్రీనివాస్, తుమ్మనపల్లి రాజేంద్ర ప్రసాద్, పబ్బోజి లక్ష్మీనారాయణ, బెజ్జారపు వెంకటరమణ, చింతలపేట శ్రీనివాస్, శ్రీనివాస్, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

నేరేళ్ల ఘటన సర్కారు నీతిమాలిన చర్య

కథలాపూర్: నేరేళ్లలో దళితులను పోలీసులతో అతిక్రూరంగా కొట్టించి సీఎం కేసీఆర్ ప్రభుత్వం తమ నీచమైన పాలనను నిరూ పించుకున్నారనని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి అయూబ్ ఖాన్ ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. పోలీసుల దెబ్బలకు దళిత కుటుంబాలు కోలుకోలే కుండా పోయాయని పేర్కొన్నారు. సీఎం రాజరిక పాలనకు స్వస్తి చెప్పకపోతే ప్రజల నుంచి గుణపాఠం తప్పదన్నారు. దళితులను బేషరుతుగా కేసు నుంచి తప్పించాలన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎస్పీ పూజలు

జగిత్యాల టౌన్ : జగిత్యాల రూరల్ మండంలోని అంబారీపేట గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవా లయంలో జిల్లా ఎస్పీ అనంతశర్మ గురువారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని ఎస్పీ పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం తీర ్థప్రసాదాలను అందజేశారు. ఎస్పీ వెంట సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శుద్ధీకరణ బాగా జరుగుతోంది

- వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు
- కలెక్టర్‌తో అభివృద్ధి పనులపై సమీక్ష

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ బాగా జరుగుతోందని, రెవెన్యూ అధికారులు పట్టాదారుల వద్దకు వెళ్లి సంతకాలు తీసుకుంటున్నారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శరత్‌ను కలిసి ఆయన పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. జమీన్‌బందీ, సాదా బైనామా, రికార్డుల శుద్ధీకరణ జగిత్యాల జిల్లాలో బాగా జరుగుతోందని, ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో మార్క్‌ఫెడ్ గోదాంలకు, వ్యవసాయ మార్క్‌ఫెడ్ కమిటీలకు స్థలాలు కేటాయించాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా జగిత్యాలలో కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్, రైపనింగ్ ఛాంబర్‌లను ఏర్పాటు చేసి మామిడి రైతులకు చేయూతనిచ్చేందుకు స్థలం కేటాయించాలని కోరగా కలెక్టర్ ప్రతిపాదనలను పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రకాశ్, జగిత్యాల ఆర్డీవో న రేందర్, మేడిపల్లి జడ్పీటీసీ పూర్ణిమ, కథలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంజయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

భోజన నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు

జగిత్యాల అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వరు. పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక పురాతన ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఎంఈవోలు, మధ్యాహ్నభోజన నిర్వహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులు రానున్న డిసెంబర్ వరకు అందుబాటులో ఉన్నాయని, కావున ఏజెన్సీల నిర్వహకులు విద్యార్థులకు సక్రమంగా భోజనాలను అందించడంతోపాటు బిల్లులను సంబంధిత ఎంఈవోలకు సమర్పించాలన్నారు. యంఈవోలు కూడా వెంటనే బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుంట ఉపాధ్యాయులు, ఏజెన్సీల నిర్వహకులు సమన్వయంతో పని చేయాలన్నారు. వంటలు వండే పరిసరాలు, వంట పాత్రలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, అపరిశుభ్రంగా ఉంటే విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు రాజమౌళి, పీఎం షేక్, కోర్స్‌డైరెక్టర్, కోరుట్ల ఎంఈఓ నరేష్, అబ్జర్వర్ రాజగోపాల్, ఆయా మండలాల యంఈవొలు, మద్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వహకులు పాల్గొన్నారు.


డీఈఓను సన్మానిస్తున్న కార్మికులు

ప్రమాదకరంగా కందకం


వెల్గటూర్‌లో ప్రమాదకరంగా ఉన్న కందకం

వెల్గటూర్: మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్ కొరకు తవ్విన కందకం ప్రమాదకరంగా మారింది. భగీరథ పనులకు ఈ నిర్లక్ష్యం నిలువుటద్దంగా నిలుస్తోంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పా ఠశాలల సమీపంలో కందకం తవ్వి నెల రోజులు కావస్తున్నా కనీసం దానిని పైపులు వేసి పూడ్చాలనే ధ్యాస కూడా లేకుం డా నిర్లక్ష్యంగా వదిలి వేశారు. దీనికి తోడు ఈ మధ్యనే దాని ని ఆనుకొని మరో కందకం తవ్వారు. దానిలో నీళ్లు ఉండడం మరీ ప్రమాదకరంగా ఉంది. నిత్యం విద్యార్థులు అక్కడే సంచరిస్తూ ఉంటారు. కొందరు ప్రాథమిక పాఠశాల చిన్నారులు లఘుశంకకు కందకం తవ్విన మట్టి పైకి ఎక్కి అక్కడే పని కానిస్తున్నారు. జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? అధికారులా? కాంట్రాక్టరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే గాని అధికారుల కళ్లకు కనిపించదు. ప్రమాదం జరిగినపుడు ఉరుకులు పరుగులు పెట్టే అధికారులు ప్రమాదం జరుగకుండా ఎందుకు జాగ్రత్త వహించరని విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం అధికారులు సంచరించే మండల కేంద్రంలోనే అదీ పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదంటే నిర్లక్ష్యం ఎంత మేర ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి వెంటనే కందకం పూడ్చివేయాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

జయశంకర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలు సమీపంలో ప్రధాన రహదారిపై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు కోసం స్థల పరిశీలనను గురువారం తెలంగాణ జాగృతి జగిత్యాల నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో మేడే రాజీవ్ సాగర్, బైరం హరి కిరణ్, మల్లేష్ యాదవ్, రాజేందర్ రావు, శీలం ప్రవీణ్, దావ సురేష్, దేవేందర్ నాయక్ ఉన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

బుగ్గారం: మండల కేంద్రంలో గురువారం జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు. హెచ్‌ఎం లక్ష్మినారా యణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ముందస్తుగా 262 విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సుశేందర్, సర్పంచ్ శరత్, సీఆర్‌పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు తిరుపతి, అనీల్, టీఆర్‌ఎస్ నాయకులు విజయ్, సత్తన్న పాల్గొన్నారు.


పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

థర్డ్ డిగ్రీ ప్రయోగించడం బాధాకరం

సారంగాపూర్: సిరిసిల్ల ఇసుక మాఫియా ఘటనలో అమాయక ప్రజలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం చాలా బాధాకరమని గురువారం టీడీపీ ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగారెడ్డి, లింగారెడ్డి, స్వామి, ప్రమోద్, చందు, సంతోష్, రామానుజం పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులతో రోడ్లు చెడిపోతున్నాయి

జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ : జిల్లాలో మిషన్ భగీరథ పైపులైన్‌లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్‌ల నిర్మాణంతో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు చెడిపోతున్నారని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్‌కు అనుమతులు లేని పనులపై లేఖను రాస్తూ మాట్లాడారు. పంచాయతీ రాజ్‌కు సంబంధించి రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా ఏ విధమైన పనులు జరుగలేదని, ప్రస్తుతం చేపడుతున్న పనులతో రోడ్లు పూర్తిగా దెబ్బతినే ప్రమాదముందని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

ఇరవై నాలుగు గంటల అంధకారంలో ప్రజలు

పెగడపల్లి : ఇరవై నాలుగు గంటలు కరెంట్ సరఫరా లేక మండల ప్రజలు అంధకారంలో గడిపారు. మండలానికి విద్యుత్ సరఫరా జరిగే 33కేవి- విద్యుత్‌లైన్ గొల్లపల్లి మండల పరిధిలో బుధవారం ఉదయం వేరే పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఐదు విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచింది. బుధవారం ఉదయం 9గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా రాత్రి ఒంటి గంట సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించినప్పటికీ రెండు నిమిషాలలోపే నిలిచిపోయింది. దీంతో మండల కేంద్రంలోని సబ్ స్టేషన్, బతికపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని పెగడపల్లి, ఏడుమోటలపల్లి, నామాపూర్, మ్యాక వెంకయ్యపల్లి, బతికపల్లి, మద్దులపల్లి, సుద్దపల్లి, లింగాపూర్, శాలపల్లి, దోమలకుంట, ఆరవెల్లి తదితర గ్రామాలలో 24గంటలపాటు కరెంట్ లేక వ్యవసాయ పంపుసెట్లు నడవక అటు రైతులు, ఇళ్లలో కరెంట్ లేక ఇటు ప్రజలు ప్యాన్లు నడవక రాత్రంతా జాగారం చేశారు. గురువారం ఉదయం 11గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించినప్పటికి పది నుంచి పదిహేను నిమిషాల మించి కరెంట్ నిలువకుండా పోతుండటంతో 24గంటల నిరంతర సరఫరా అంటే 24 గంటలు ఎదురు చూసుడేనేమో అంటూ మండల ప్రజలు విద్యుత్ సరఫరా పట్ల విసుకుంటున్నారు.

ఉరేసుకుని విద్యార్థిని బలవన్మరణం

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో ఎం.డీ సనా (17) అనే ఇంటర్ విద్యార్థిని ఇంట్లో దూలానికి తాడుతో ఉరేసుకుని గురువారం బలవన్మరణం చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సనా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కళాశాలలో హాస్టల్లో ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సెలవుల నిమిత్తం ఇటీవల ఇంటికి వచ్చిన సనాను కళాశాలకు వెళ్లాల్సింది గా తల్లి, అన్న మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో దులానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని భవానినగర్‌లో బుధవారం రాత్రి పేకాట స్థావరంపై పట్టణ పోలీసులు దాడులు చేసి ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి 7,600 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ తెలిపారు.

బీజేపీని బలోపేతం చేసేలా ప్రణాళికలు

జగిత్యాల టౌన్ : జిల్లాలో బీజేపీని బలోపేతం చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాజోజీ భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో గురువారం జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చాణక్య విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి బీజేపీలో చేరాడు. జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్ రావు మనోహర్ రెడ్డికి కండువా వేసి పార్టీలోకి చేర్చుకున్నారు. అదే విధంగా 18మండలాల్లోని పలువురు పార్టీలో చేరారు. మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో మురళీధర్ రావుకు కొండగట్టు అంజన్న ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు.

డిగ్రీ సెమిస్టర్‌లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల అర్బన్: శాతవాహన విశ్వ విద్యాలయం విడుదల చేసిన డిగ్రీ రెండో సెమిస్టర్‌లో జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బీఎస్సీ ఎంపీసీఎస్‌లో కె.శ్రీలేఖ 9.4, ఎస్.అనిల్ 9.44, ఆర్.నవ్య 9.16, ఎమ్.భానుప్రసాద్ 9.12, జి.ప్రియాంక 9, కె.రాజు 8.96, యం.గంగారెడ్డి 8.87, జి.భవాని 8.7, ఎస్.స్రవంతి 8.6 జీపీఏ సాధించారు. వీరిని కళాశాల డైరెక్టర్లు కొండ లక్ష్మణ్, కాట్నపల్లి లక్ష్మణ్, సింగం భాస్కర్, ఎస్.జైపాల్‌రెడ్డి, శంకర్, మ్యాన సుధాకర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

ఆటోమేటిక్ స్టాటర్లు తొలగింపు

వెల్గటూర్: వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరాఫరా చేస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ ఆటోమేటిక్ స్టాటర్లు తొలగించుకోవాలని ఇన్‌చార్జి ఏడీఈ సంపత్ కుమార్ పేర్కొన్నారు. చాలా గ్రామాలలో రైతులు స్టాటర్లు తొలగించుకోలేదని అన్నారు. గురువారం కోటిలింగాలలో విద్యుత్ అధికారులు స్టాటర్లను తొలగించారు. ప్రతీ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్టాటర్లు తొలగిస్తామని, తొలగించని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు సహకరించి స్టాటర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

ధర్మపురి: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5 న హైదరాబాద్‌లోని వీఎస్‌టీ ఆర్‌టీసీ కళ్యాణ మండపంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజనం వంట కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు చిటనోజి గంగాధర్ కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో ధర్మపురి, బుగ్గారం మండలాల కార్మికుల సంఘం అధ్యక్షులు కొత్తపెల్లి లక్ష్మి, తాడెపు భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దుర్గం మల్లమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్‌లో బాలికల ప్రతిభ

వెల్గటూర్: శాతవాహన యూనివర్సిటి డిగ్రీ సెకండ్ సెమిస్టర్‌లో మండల కేంద్రంలోని హర్ష శ్రీ డిగ్రీ కళశాల బాలికలు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో మమత 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచింది. మమత 9.8 జీపీఏ సాధించింది. బీజడ్‌సీ విభాగంలో నిరోష 9 జీపీఏ, బీకాం సీఏ విభాగంలో రమ్య 9.7 జీపీఏ, స్వాతి 9.5 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వీరిని కళాశాల యా జమాన్యం మునీందర్, ప్రసాద్, శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

విహార యాత్రలో విషాదం..

● విద్యుదాఘాతంతో మహా రాష్ట్రవాసి మృతి
● మరొకరి పరిస్థితి విషమం

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో ఉన్న ఏ 1 లాడ్జిలో గురువారం ఉదయం జరిగిన విద్యుదాఘాతం ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన మనీష్‌డాగే(35) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు విజయ్‌విఠల్ చంద్రకర్ తీవ్రగాయాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహారాష్ట్రకు చెందిన 9 మంది బుధవారం బొలెరో వాహనంలో నాగపూర్ నుంచి విశాఖపట్నంకు విహార యాత్రకు బయలుదేరారు. రాత్రి 9 గంటలకు కరీంనగర్‌కు చేరుకున్న బృందం మంచిర్యాల చౌరస్తాలోని ఏ1 లాడ్జిలో దిగారు. లాడ్జిలోని రెడవ అంతస్థులోని గదుల్లో రాత్రి బస చేసిన 9 మంది గురువారం ఉదయం విశాఖపట్నంకు బయలుదేరటానికి సిద్ధం అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మొదట విజయ్‌విఠల్ చంద్రకర్ స్నానం చేసిన అనంతరం లాడ్జి పోర్టికోలోకి వచ్చి టవల్‌ను దులుపుతుండగా లాడ్జికి రెండు అడుగుల దూరం నుంచి వెళుతున్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తాకటంతో ఒక్కసారిగా విద్యుదాఘాదానికి గురయ్యాడు. దీంతో అతని అరుపులు విని మనీష్‌డాగే అక్కడికి చేరుకుని విజయ్‌విఠల్ చంద్రకర్‌ను లాగేందుకు ప్రయత్నించగా ఇద్దరికి విద్యుత్‌షాక్ తగిలి కిందపడ్డారు. దీంతో మనీష్‌డాగే అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్‌విఠల్‌చంద్రకర్‌ను కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నా ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోనందును ప్రమాదానికి లాడ్జి నిర్వాహకుడు జైనల్ అబుదిన్ నిర్లక్ష్యమే కారణమని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


మనీష్‌డాగే మృతదేహం

కాంక్రీట్ మిషన్ కింద పడి ఆపరేటర్ మృతి

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్ వద్ద ప్రాజెక్టు పనుల్లో పని చేస్తున్న అసిస్టెంట్ ఆపరేటర్ కాంక్రీట్ మిక్సర్ మిషన్ కిందపడి గురువారం మృతి చెందాడు. మహబుబ్‌నగర్ జిల్లా అచ్చంపేటకు చెందినమహేష్ (24) బతుకుదెరువు కోసం ప్రాజెక్టు పనుల్లో కాంక్రీట్ మిక్సర్ మిషన్ అసిస్టెంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో పనులు పూర్తైన తరువాత మిషన్‌ను కడిగి తీస్తుండగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడకక్కడే మృతి చెందాడు.

తల్లి హత్య కేసులో తనయుడి అరెస్టు


నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు

కరీంనగర్ క్రైం : ఆస్తి గొడవల్లో కన్నతల్లిని హత్య చేసిన కేసులో నిందితుడు అయిన మృతురాలి కొడుకు మొగిలి ఎల్లయ్య(33)ను కరీంనగర్ రెండవ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం కోతిరాంపూర్‌లోని మొగిలి పోచమ్మ(60)ను ఆమె చిన్న కొడుకు మొగిలి ఎల్లయ్య కత్తితో మెడ నరికి అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. పోచమ్మ నివాసం ఉంటున్న గది, ఇంటి స్థలంతో పాటు తాగుడుకు డబ్బుల కోసం తల్లితో గొడవపడి ఆగ్రహంతో అక్కడే ఉన్న కత్తితో హత్య చేశాడని కరీంనగర్ ఒకటవ ఠాణా సీఐ తుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో నిందితుడి అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలిచామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నల్లబెల్లం పట్టివేత

ఓదెల: మండలంలోని కొలనూర్ శివారులో గురువారం ఇద్దరు మహిళల నుంచి 40 కిలోల నల్లబెల్లం, 3 కిలోల పటికను పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ సుల్తానాబాద్‌కుచెందిన జట్టిపాటి వసంత, కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లకుచెందిన సంపంగి బుచ్చమ్మ నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక సామగ్రితో కొలనూర్ శివారులో పట్టుపడ్డారు. వీరిద్దరిని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

తక్కువ వడ్డీతో రుణాలు అంటూ మోసం

● ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్టు ● రూ. 1.05 లక్షల నగదు స్వాధీనం
● 4 ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్ల పట్టివేత

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ప్రచారం నిర్వహించి మోసానికి పాల్పడిన ఆరుగురు సభ్యులు గల అంతర్‌జిల్లా ముఠాను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్ఐ సతీశ్ వివరాలను వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల వద్ద రూ. 1,05,500 నగదు, నాలుగు ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రెడ్డెపల్లి గ్రామానికి చెందిన గంధాల రాజశేఖర్, కుడెంత శ్రీధర్‌లతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొంతకాలంగా నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ముందస్తుగా ఆన్‌లైన్ చార్జీలు, ఆర్‌బీఐ ట్యాక్స్, వెరిఫికేషన్ చార్జిస్ చెల్లించాలంటూ నమ్మబలికారు. వీరి మాయ మాటలు నమ్మిన సాతారం గ్రామానికి చెందిన గున్నాల రంజీత్‌కుమార్ పలు దఫాల్లో రూ. 1.34 లక్షలు చెల్లించాడు. తరచుగా డబ్బులు అడుగుతుండడంతో అనుమానం వచ్చిన రంజీత్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేయడంతో ఇదంతా మోసం అని తేలింది. రంజిత్ వద్ద మరికొంత డబ్బులు తీసుకోవడానికి స్థానిక మండల కేంద్రంలోని నంది బొమ్మ వద్దకు వచ్చిన ఆరుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఇందులో రూ. 1.05 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో ఇరువురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పారిపోయిన నిందితులు దొరికితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందన్నారు. కేసు పరిశోధనలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ, ఎస్ఐలు అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని తెలిపారు.


నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

పెద్దపల్లిలో బెల్లం పట్టివేత

● దుకాణాలు మూయించి కలెక్టర్ వద్దకు వెళ్లిన వ్యాపారులు
● అధికారుల తీరుపై విమర్శలు


బెల్లం లోడ్‌తో పట్టుబడ్డ లారీ

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం గురువారం ఉదయం పట్టణంలోని శంకర్‌గంజ్‌లో రెండు లారీల నుంచి బెల్లం దించుతుండగా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. నాందేడ్ నుంచి వచ్చిన లారీలో 800 కాటన్లు, పుణే నుంచి వచ్చిన లారీలో 370 కాటన్లు ఉన్నాయి. ఒక్కొక్క కాటన్‌లో సుమారు 18 నుంచి 20 కేజీలతో మొత్తం సుమారుగా 230 క్వింటాళ్ల బెల్లం ఉంటుంది. అయితే 370 కాటన్లు తెచ్చిన లారీకి మాత్రం బిల్స్ ఉన్నాయి. ఏ దుకాణంలో ఎంత దించాలన్నా వివరాలుండగా, 800 కాటన్లు తెచ్చిన లారీకి ఏలాంటి బిల్లులు లేవు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు ఆ లారీని సీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. డ్రైవర్లను విచారించారు. ఈ తతంగం అంతా జరుగుతండగా ముగ్గురు ప్రముఖులు అక్కడకు చేరుకుని లారీలను విడిచి పెట్టాలని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఎక్సైజ్ అధికారులకు, వ్యాపారులకు కాస్త వాగ్వాదం జరగడంతో పోలీసులకు అక్కడకు చేరుకున్నారు. దీంతో వ్యాపారులు అక్కడి నుంచి వెళ్లి తెరిచి ఉన్న కిరాణ దుకాణాలను మూయించారు. అనంతరం అందరూ కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి శ్రావణ మాసం, సమ్మక్క సారక్క జాతరలు ఉన్న నేపథ్యంలో తెల్ల బెల్లం విక్రయిస్తుంటామని ఈ నేపథ్యంలో బెల్లం గురువారం దిగుమతి చేసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ కార్యాలయం, తదితర అధికారుల నుంచి ఇక్కడ విచారణ చేస్తున్న అధికారులకు ఫోన్లు వచ్చాయి. అప్పటి వరకు లారీలను సీజ్ చేస్తామని ప్రకటించిన అధికారులు మాట మార్చి విచారణ తదుపరి సీజ్ చేస్తామని తెలిపారు. ఎలాంటి బిల్లులు లేకుండా పెద్ద మొత్తంలో బెల్లం దించుతున్నది వాస్తవమే అని తేలినప్పటికి ఇంకా విచారణ ఏముంటుందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గుడుంబా మహమ్మారిని తరిమికొట్టేందుకు నల్ల బెల్లాన్ని నిషేందించాలని ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చారని పండుగలు, పూజల అవసరనిమిత్తం దుకణాల్లో ఒక్కటి రెండు కాటన్లకు తెల్ల బెల్లం మాత్రం విక్రయించవచ్చని అంతకు మించి ఉంటే కేసులు నమోదు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యాపారి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన గూడూరి సురేందర్ (42) అనే వ్యాపారి అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాంధీచౌరస్తాలో రెడిమెడ్ దుకాణాన్ని నిర్వహిస్తూ భార్యా, పిల్లలను పోషిస్తున్నాడు. కొంత కాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షలు చేయించుకున్నా వ్యాధి నయం కాకపోవడంతో మనస్తాపానికి గురైన సురేందర్ గురువారం ఉదయం ఇంట్లో నుంచి తన ద్విచక్రవాహనంపై వెళ్లాడు. దుకాణం తీయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు అతని కోసం గాలింపు చేపట్టారు. పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్ వద్ద ద్విచక్రవాహనం ఉండటం, చెరువులో చెప్పుల జత ఉండడంతో కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సురేందర్ మృతదేహాన్ని బయటకు తీయించారు. భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్‌లోని సుభాష్‌నగర్, కృష్ణనగర్‌లో వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌పోర్స్ పోలీసులు వ్యభిచార గృహాలపై దాడులు చేశారు. సుభాష్‌నగర్‌కు చెందిన మహిళ కొద్ది నెలలుగా వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తోంది. గురువారం సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేయడంతో ఒక యువతి, హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన నగల సందీప్‌రెడ్డి పట్టుబడ్డాడు. సందీప్‌రెడ్డితోపాటు వ్యభిచార గృహం నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకుని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బొమ్మకల్ గ్రామపంచాయతి పరిధిలోని కృష్ణనగర్‌లో కూడా వ్యభిచారం నడుస్తుందన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం ఒక ఇంటిపై దాడి చేయగా ఇద్దరు మహిళతోపాటు ఒక విటుడు పట్టుబడ్డాడు. కృష్ణనగర్‌కు చెందిన మహిళ కొన్నేళ్లుగా వ్యభిచారం నిర్వహిస్తూ డబ్బులు సంపాదిస్తోంది. గురువారం కూడా వ్యభిచారం నడిపిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం నాగయ్య అనే విటుడితో పాటు నిర్వహకురాలిని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, కరీంనగర్ రూరల్ ఎస్ఐ తిరుమల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ తగాదాల్లో ఇరు వర్గాల దాడులు

● హత్యాయత్నం చేశారని ఒక వర్గం ఆరోపణ


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మయ్య, రాజ్‌కుమార్

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ పట్టణ పరిధిలోని గణేశ్‌నగర్ వద్ద ఉన్న ఓ భూమి వివాదంలో రెండు కుటుంబాలు పరస్పరం దాడికి పాల్పడ్డాయి. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గన్నారపు ఐలయ్య, రవీందర్ ఇద్దరూ అన్నదమ్ములు. 20 ఏళ్ల క్రితం మైసయ్య అనే వ్యక్తి దగ్గర ఐలయ్య, రవీందర్‌లు భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. భూమిని చదును చేస్తుండగా ఆభూమి తమదేనని రంగాపూర్ గ్రామానికి చెందిన బండి సమ్మయ్య కుటుంబం వచ్చి ఐలయ్య వర్గంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఐలయ్య టౌన్ సీఐ రమణమూర్తికి ఫిర్యాదు చేశాడు. ఐలయ్య కుటుంబ సభ్యులు కూడా తమపై హత్యాయత్నానికి పాల్పడ్డారని బండి సమ్మయ్య, భార్య, కొడుకు, కోడలు ఆరోపిస్తున్నారు. 208ఎ సర్వే నంబరులో తమకు భూమి వస్తుందని తమ కుటుంబ సభ్యులపై క్రిమిసంహారక మందు తాగించి దాడి చేశారని వారు తెలిపారు. పోలీసులు సమ్మయ్య కుటుంబాన్ని హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. సమ్మయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు అందలేదని సీఐ తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామ రైల్వేస్టేషన్లో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైల్లో నుంచి కింద పడి మృత్యువాత పడ్డాడు. కాజీపేట వైపు వెళ్లే గుర్తు తెలియని రైల్లో నుంచి కింద పడ్డాడని, వయస్సు 35సంవత్సరాలు, బ్లూ కలర్ ఫుల్ షర్టు, యాష్ కలర్ ప్యాంట్ వేసుకొని ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

తెలంగాణకు పట్టిన శని కేసీఆర్

● తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పిశాచా? ● సీఎం వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి

● 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాజయం తప్పదు ● సీఎల్పీ ఉపనేత టి జీవన్‌రెడ్డి

కరీంనగర్ టౌన్: ఎన్నో ఆశలు, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ శనిలా దాపురించారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత టి జీవన్‌రెడ్డి విమర్శించారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేయడంపై కోర్టు స్పందన చూసిన కేసీఆర్ బుధవారం పాత్రికేయుల సమావేశంలో మతిభ్రమించి మాట్లాడారన్నారు. సీఎం హోదాలో ప్రభుత్వ ప్రక్రియకు ఎమైనా అడ్డంకులు, సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించేందుకు ప్రయత్నించాల్సింది పోయి, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ కాంగ్రెస్‌ను పిశాచిగా పోల్చడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీమాంధ్రలో పార్టీకి నష్టం వాటిల్లుతుందని అంచనా వేసినప్పటికీ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించిన కాంగ్రెస్ విద్యార్థుల ఆత్మబలి దానాలకు ముగింపు పలకాలని తెలంగాణ ఇచ్చిందన్నారు.

● వారసత్వ ఉద్యోగాల బాధ్యత ఎవరిది?..

సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కేసీఆర్‌ది కాదా అని ప్రశ్నించారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్న వెంటనే సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తే ఇప్పుడీ సమస్య వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రెండేళ్లు కాలయాపన చేసి, సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలు దగ్గరపడ డంతో రిటైరుమెంట్ వయసును రెండేళ్ల నుంచి ఏడాదికి కుదించి వారసత్వ ఉద్యోగాలను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ కార్మిక సంఘం కార్మికులు అంతర్గత కుమ్ములాటలతో కోర్టును ఆశ్రయిస్తే దాన్ని కూడా కాంగ్రెస్‌కు ఆపాదించడాన్ని ఖండించారు. ఉద్యోగాల క్రమ బద్ధీకరణ, కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో రిజర్వే షన్లను పాటించకపోవడంతో కోర్టు జోక్యం చేసుకుం టుందని తెలిపారు. సీఎం చేసిన వాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. రిజర్వేషన్లను పాటించకపోవ డంతో ఎస్సీ, ఎస్టీ, అల్ప సంఖ్యాక వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లు తోందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఉద్యోగాల భర్తీని కాంగ్రెస్ అడ్డుకుంటుందని సీఎం అనడం సరి కాదని స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

● న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంది..

సమాజంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే లేవని, బాధితులెవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వీలుంటుందనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని జీవన్‌రెడ్డి సూచించారు. 2013 భూసేకరణ చట్టం రూపకల్పనలో భాగస్వాములైన కేసీఆర్ ఆ చట్టాన్ని ఉల్లంఘించి 123 చట్టాన్ని తీసుకురావడాన్ని కోర్టు తప్పుపట్టిందని, దీంతో 2017లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టానికి రూపకల్పన చేసిందన్నారు. రీడిజైనింగ్ కారణంగానే ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే అవకాశమున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ డీపీఆర్ సమర్పించలేదని ఆరోపించారు. ప్రాజెక్టులు, ఉద్యోగాలను అడ్డుకుంటున్నారని సీఎం కేసీఆర్ అబద్దాలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మభ్యపెడతారని ప్రశ్నించారు. ఇసుక దోపిడీదారులెవరో ప్రజలకు తెలుసునని, లారీ డ్రైవర్ గౌడ్ కావడంతో పొన్నం ప్రభాకర్‌కు హస్తముందని చెబుతున్నారన్నారు. ఇసుక క్వారీ ఎవరిదో, సంతోష్‌రావు ఎవరికి దగ్గరి బంధువో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటన తెలిసి చేసినా, తెలియక చేసినా బాధ్యులను శిక్షించే బాధ్యత ప్రభుత్వానిది కాదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ తొలి పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చేసిన హామీని నిలబెట్టుకోవాలని పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని హెచ్చరించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రభుత్వం పక్షాన ప్రకటన చేయాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని, జిల్లా ప్రజలు సంఘీభావం తెలుపాలని జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు పరాభవం తప్పదన్నారు.

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మాజీ మేయర్ డి శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, డీసీసీ అధికార ప్రతినిధి ఒంటెల రత్నాకర్, టీపీసీసీ కార్యదర్శి గందె మాధవి మహేశ్, బీసీసెల్ అధ్యక్షుడు డిందిగాల మదు, తాటికొండ భాస్కర్, బూస అంజయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను చంపడానికే అధికారంలోకి వచ్చారు

● సీఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

● ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం



కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలోని దళితులను చంపడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏం చేసినా ఎవరూ మాట్లాడకూడదనే నీచమైన ఆలోచనలో ఉందని ఆరోపించారు. దళితులు గుండాలని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సంగతి మరచి పోయారా అని ప్రశ్నించారు. నిరాహార దీక్షలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంకూరి సురేందర్, కార్యదర్శి లంకదాసరి కనకయ్య, ఉపాధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్, జిల్లా ఇన్‌చార్జ్ సముద్రాల అజయ్, నగర అధ్యక్షుడు గండి గణేశ్, ప్రధానకార్యదర్శి జీడీ రమేశ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, నగరఅధ్యక్షుడు కరుణాకర్, జన్నుకరుణాకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇదేనా బంగారు తెలంగాణ..?

● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ● నేరెళ్ల బాధితులకు పరామర్శ

వేములవాడ: బంగారు తెలంగాణ అంటే దళితులను పోలీసులు చిత్రహింసలకు గురిచేయడమేనా అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి మురళీధర్‌రావు ప్రశ్నించారు. నేరెళ్ల ఘటన బాధితులను వేములవాడలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు పెట్టిన చిత్రహింసలను బాధితులు ఆయనకు వివరించారు. అనంతరం మురళీధర్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక ప్రజలు కావాలో.. ఇసుక మాఫియా కావాలో ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియానే ప్రభుత్వాన్ని నడిపిస్తోందని, నేరెళ్ల ఉదంతంలో పోలీసుల కిరాతకం, చిత్రహింసల వెనుక టీఆర్ఎస్ హస్తం ఉన్నదని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేరెళ్లలో దళితులు, బడుగులను చిత్రహింసలకు గురిచేసిందని, ప్రజలకు ప్రభుత్వం అందించే బంగారు తెలంగాణ ఇదేనా అని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనపై మంత్రి కేటీఆర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

బాధ్యులైన జిల్లా ఎస్పీతోపాటు పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరెళ్ల ఘటనపై గవర్నర్‌కు, జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆడెపు రవీందర్, రేగుల మల్లికార్జున్, లింగంపల్లి శంకర్, జంగం రాజేందర్, బండ మల్లేశం యాదవ్, సంటి మహేశ్, కూరగాయల శ్రీశైలం, పెంట నరేశ్ పాల్గొన్నారు.

ఆశాలు ఇతర యూనియన్‌లను నమ్మవద్దు

● ఉమ్మడి జిల్లా ఆశా వర్కర్ల ఇన్‌చార్జ్ కె రాఘవులు

టవర్‌సర్కిల్: ఆశావర్కర్లు ఇతర యూనియన్‌లను, సంఘాలను నమ్మవద్దని ఉమ్మడి జిల్లా ఆశా వర్కర్ల ఇన్‌చార్జ్ కె రాఘవులు తెలిపారు. నగరంలోని కోతిరాంపూర్‌లో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఆశాలకు నెలకు రూ.6 వేల వేతనం పెంచి ఇస్తున్నారన్నారు. కొన్ని యూనియన్లు, సంఘాలు ఆశావర్కర్లను తపుదోవపట్టించి వారి వద్ద సభ్యత్వ రుసుం వసూలు చేసి పబ్బం గడుపుతున్నాయని ఆరోపించారు. అన్ని వేళల టీఆర్ఎస్‌కేవీ అండగా ఉండి, ఆశాల అభివృద్ధికి చేయూతనిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆశాలు రజియాభేగం, రాజమణి, తిరుపతమ్మ, పద్మ, శారద, అంజలి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

● మంగళవారం 1 ఆగస్టు 2017

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కల్తీ మాయ..

- జోరుగా నిత్యావసర వస్తువుల కల్తీ
- అనారోగ్యం బారిన ప్రజలు



కల్తీ నెయ్యి తయారీ (ఫైల్)

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జిల్లాలో కల్తీ వ్యాపారం జోరుగా సాగుతోంది. బియ్యం, పప్పులు, ఉప్పులే కాకుండా నూనె, నెయ్యి, పసుపు, పాలతో పాటు ఏకంగా ద్విచక్ర వాహనాల్లో పోసే క్రూడ్ ఆయిల్ కూడా కల్తీకి పాల్పడుతుంటారు. అనేక ఏళ్లుగా ఇక్కడ కల్తీ నూనె, కల్తీ నెయ్యి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. కానీ ఏనాడూ అధికారులు ఎక్కడా దాడులు చేసిన దాఖలాలు లేకపోగా, కేసులైతే ఎక్కడా కనిపించవు. దీంతో జిల్లాలో కొందరు కల్తీ వ్యాపారులది ఆడిందే ఆటగా మారింది. గుట్టుచప్పుడు కాకుండా కల్తీ వ్యాపారాలు చేస్తుండటంతో నిరక్షరాస్యులైన గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజలు వాటిని ఉపయోగిస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కల్తీపై కన్నెర్రజేసింది. ఏ ఒక్క వ్యాపారం కూడా కల్తీగా సాగడానికి అవకాశాలు ఇవ్వకూడదని, ఒకవేళ కల్తీ వ్యాపారం చేసినట్లయితే దాడులు చేయడంతో పాటు కేసులు పెట్టాలంటూ ఆదేశాలు వచ్చాయి. అయినా జిల్లాలో గుట్టు చప్పుడు కాకుండా కొందరు కల్తీగాళ్లు తమ వ్యాపారం సాగిస్తూనే ఉన్నారు. ఇటీవల జిల్లాలో కల్తీ నూనెల వ్యాపారాన్ని పోలీసులే బట్టబయలు చేశారు. జగిత్యాలలో జిల్లా ఎస్పీ అనంతశర్మ దాడులు చేసి పెద్ద ఎత్తున నూనె పట్టుకున్నారు. అలాగే జగిత్యాలలోని బాలాజీ థియేటర్ సమీపంలో, పోచమ్మవాడ ప్రాంతంలో కల్తీ నెయ్యి వ్యాపారం కూడా జోరుగా సాగుతోంది. రైస్‌మిల్లర్లతో పాటు హోల్‌సేల్, రిటేల్ బియ్యం వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా బియ్యం కల్తీకి పాల్పడుతున్నారు.

కల్తీ నూనెకు పెట్టింది పేరు...

జిల్లా కల్తీ నూనెకు పెట్టింది పేరు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో ఉన్న కొందరు ఆయిల్ మిల్లుల్లో ఈ కల్తీ వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది. కేవలం నూనె తయారీకి అనుమతులు తీసుకున్న వీరు కల్తీకి పాల్పడుతూ దర్జాగా ప్యాకెట్ల రూపంలో నూనెను విక్రయిస్తున్నారు. గిట్టుబాటు కావడం లేదనే ఆలోచనతో కొందరు ఫుడ్ సేఫ్టీ స్టాండ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి అనుమతులు తీసుకుని ఈ కల్తీ నూనె వ్యాపారానికి తెర లేపుతున్నారు. నిజానికి ఆయిల్ మిల్లుల్లో ఒరిజినల్‌గా పల్లి నూనెను విక్రయించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం బ్లండెడ్ ఆయిల్‌కు అనుమతి ఇవ్వగా, దానికి సాకుగా చేసుకుని వ్యాపారులు కల్తీలకు పాల్పడుతున్నారు. బ్లండెడ్ ఆయిల్‌లో 80 శాతం మేరకు వేరుశనగ నూనె, 20 శాతం మేరకు పామాయిల్ కలుపుకుని ప్యాకెట్ తయారు చేసి, ఏది ఎంత మోతాదులో ఉందో స్పష్టంగా కనిపించేలా ముద్రించాల్సి ఉంది. కానీ వ్యాపారులు తక్కువ ధరకే లభిస్తున్న పామాయిల్, రైస్ బార్న్ (తవుడు) ఆయిల్, సోయా ఆయిల్‌ను 80 శాతం మేరకు తీసుకుని, 20 శాతం మేరకే వేరుశనగ నూనెలో కలిపి మోసాలకు పాల్పడుతున్నారు. వేరుశనగ బొమ్మలను కవర్‌పై పెద్దగా ముద్రించి వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. రైస్ బార్న్ అయిల్, సోయా ఆయిల్‌కు ఎలాంటి వాసన ఉండకపోవడంతో దీనిని అవకాశంగా తీసుకుని పల్లి నూనెలో కలుపుతుండటంతో పూర్తిగా పల్లి నూనె వాసనే వస్తుండటంతో వినియోగదారులను మోసగించి అంటగడుతున్నారు. నిజానికి ఒరిజినల్ పల్లి నూనె ధర కిలోకు రూ.120 నుంచి రూ.130 ఉంటుంది. ఇప్పుడు వ్యాపారులు కల్తీలకు పాల్పడి తయారు చేసిన పల్లి నూనె ధర రూ.65 నుంచి రూ.70 వరకు ఉంటుంది. కానీ వినియోగదారులకు తక్కువ ధర అంటూ కిలోకు రూ.100 నుంచి రూ.110కి విక్రయిస్తున్నారు.

అనారోగ్యం బారిన ప్రజలు..

కల్తీ నూనె సేవించిన ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. కల్తీ నూనెతో చేసిన పదార్థాలు తినడం వల్ల అసిడిటీ వస్తుంది. అలాగే క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్‌వంటి వ్యాధులు కూడా సోకడంతో ఆస్పత్రులపాలు అవుతున్నారు.



బియ్యం బ్యాగులు (ఫైల్)

బియ్యంలో మోసం...

తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా ప్రజలు ఆహారంగా బియ్యాన్ని వంట చేసుకుని తింటుంటారు. అందుకే ఈ ప్రాంతంలో బియ్యానికి మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు బియ్యంలోనూ మోసానికి పాల్పడుతున్నారు. దొడ్డు బియ్యాన్ని తీసుకుని డబుల్ పాలిషింగ్ చేస్తూ సన్న బియ్యం పేరిట వినియోగదారులకు అంటగడుతున్నారు. బీపీటీ, హెచ్‌ఎంటీ అని సన్న బియ్యాన్ని చూపించి వ్యాపారులు విక్రయిస్తుంటే గుర్తించలేక వినియోగదారులు మోసపోతున్నారు. వాస్తవానికి నాసిరకం, మంచిరకం బియ్యంలో నాణ్యతతో పాటు ధరల్లో కూడా బాగా వ్యత్యాసం ఉంటుంది. ధరల్లో కిలోకు రూ.5 నుంచి రూ.20 మేరకు తేడా ఉంటుంది. ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా రూపాయికే కిలో బియ్యాన్ని విక్రయిస్తుండగా, కొందరు వ్యాపారులు వాటిని తక్కువ రకే కొనుగోలు చేసి, డబుల్ పాలిషింగ్ చేస్తూ సన్నగా మార్చుతున్నారు. పాలిష్, స్టీమింగ్‌లో కొన్ని మెళకువలు పాటించడంతో సన్న బియ్యానికి, దొడ్డు బియ్యానికి తేడా కనబడకుండాపోతుంది. ఓ దశలో ధాన్యం పండించే రైతు కూడా గుర్తు పట్టలేనంత వీలుగా తయారు చేసి బీపీటీ, హెచ్‌ఎంటీ రకం బియ్యంలో వాటిని కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారు. దోపిడీఅరికట్టాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి తనిఖీలు చేయడం లేదు.

> **కల్తీ నెయ్యి గుర్తించడానికి నెయ్యి కొద్దిగా తీసుకుని, దానిని బాత్‌రూమ్ యాసిడ్, కొద్దిగా చక్కెర వేసి బాగా కలపాలి. అది గులాబీ రంగులోకి వచ్చినట్లయితే కల్తీ నెయ్యిగా నిర్ధారణ అవుతుంది.**

కల్తీ నెయ్యి విక్రయాలు..

జిల్లాలో కల్తీ నెయ్యి విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. కిలో ఆవు నెయ్యి సుమారుగా రూ.600 నుంచి రూ.650కి విక్రయిస్తుంటారు. అదే బర్రె నెయ్యి అయితే కిలోకు రూ.500 వరకు విక్రయిస్తుంటారు. అయితే కొందరు దళారులు కల్తీ నెయ్యిని తయారు చేసి వినియోగదారులకు అంటగడుతున్నారు. ఎక్కువగా డాల్డా (వనస్పతి)ని వేడి చేసి, 80 శాతం డాల్డాలో 20 శాతం ఒరిజినల్ నెయ్యిని కలుపుతూ వినియోగదారులకు అంటగడుతున్నారు.

కల్తీ పాలతో అనారోగ్యం..

డిమాండ్‌కు సరిపడా పాలు ఉత్పత్తి లేక వ్యాపారులు కల్తీకి తెర లేపుతున్నారు. కొందరు గ్రామాల నుంచి తెస్తున్న ఒరిజినల్ పాలలో ప్యాకెట్లు కొనుగోలు చేసి వాటిని కలుపుతూ ఒరిజినల్ పాల పేరిట వినియోగదారులకు అంటగడుతున్నారు. షాంపోను గిన్నెలో పోసి, దానిలో కొంత నూనె వేసి బాగా కలిపితే దాని నుంచి తెల్లటి పాల వంటి నురుగ వస్తుంది. దానికి పాల ఫ్లేవర్స్‌ను కలిపి పాలు తయారు చేస్తున్నారు. ఇటీవల కొందరు యూరియా నుంచి కూడా పాలు తయారు చేస్తున్న ఘటనలు బయటపడ్డాయి. ఈ కల్తీ పాల వల్ల కాలేయంతో పాటు జీర్ణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది.

> **కల్తీ పాలను గుర్తించాలంటే వేడి పాలను గ్లాసులో తీసుకుని, నిమ్మరసం పిండితే పాలు విరిగిపోవాలి. అలాగే విరిగిపో లేదంటే కల్తీ పాలుగా గుర్తించవచ్చు.**

కారం పొడి కల్తీ...

కారం పొడిలో ఎక్కువగా రంపపు పొట్టు, తవుడును కలుపుతుంటారు. రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతుంటారు. ఇది పెట్రోలియం బై పొడక్ట్. ఈ కల్తీ కారం పొడి వాడటం వల్ల క్యాన్సర్‌లాంటి భయంకర రోగాలు వస్తుంటాయి.

> **కారం టీ స్పూన్, బాత్‌రూమ్ క్లీన్ చేసే యాసిడ్ కొద్దిగా మిక్స్ చేయాలి. కారం పొడి మొత్తం గులాబీ రంగులోకి మారుతుంది. కాసేపటి తర్వాత కొన్ని నీళ్లు పోస్తే ఎరుపు రంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి.**

ప్రభుత్వ సేవలు పారదర్శకం

- దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో...
- అధికారులందరికీ డిజిటల్ కీ..
- తొలిసారిగా మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో..

మెట్‌పల్లి: ప్రభుత్వ కార్యాలయంలో సేవలన్నీ పారదర్శకంగా ఉండేందుకు మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రయోగాత్మకంగా 'ఈ-ఆఫీస్' విధానం ఏర్పాటు చేశారు. మెట్‌పల్లి సబ్ కలెక్టర్, జిల్లా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖ్ అలీ ప్రత్యేక శ్రద్ధతో మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఈ - ఆఫీస్‌గా తీర్చిదిద్దారు. ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు అకౌంట్‌లు కల్పిస్తున్నారు. ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన అకౌంట్‌లలో శాఖల కార్యకలాపాలు కంప్యూటర్ ద్వారా కాగిత రహితంగా నిర్వహించడానికి యత్నిస్తున్నారు. ఇందుకు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్, వెబ్‌సైట్, డిజిటల్ లాక్ కీలు, స్కానర్లు వినియోగిస్తున్నారు. ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఇంటర్‌నెట్ వినియోగంపై మెళుకువలను అందించారు. సుమారు గత వారం రోజులుగా ఈ ప్రక్రియ మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ట్రయల్‌గా కొనసాగుతోంది. త్వరలోనే జిల్లా అంతటా అధికారికంగా ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నారు.



ఈ -ఆఫీస్ అమలు చేస్తున్న మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం

వేగవంతం, పారదర్శకమైన పాలన...

ప్రభుత్వ కార్యాలయంలో ఏ పని కావాలన్నా దరఖాస్తు చేసుకుని రోజుల తరబడి తిరగాల్సి వస్తోంది. దరఖాస్తు చేసుకుంటే నెలలు గడిచినా పరిష్కారం కాకపోవడం అనేది సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇక నుంచి ఉండదు. అధికారుల నిర్లక్ష్యం కనిపించదు. కింది స్థాయి అధికారులు పట్టించుకోక పోవడం వంటివి ఉండవు.

జిల్లాలో ప్రయోగాత్మకంగా..

జిల్లాలో మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని సంగారెడ్డి, మహబుబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయాల్లో మాత్రమే ఇది అమలులో ఉంది. తాజాగా ఈ జాబితాలోకి మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం చేరింది. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ పద్ధతి అమలు చేయడం మొదటి సారి.

అమలు ఇలా...

కార్యాలయంలో ప్రజలు అందించే ప్రతి దరఖాస్తు ముందుగా ఇన్‌వార్డు సెక్షన్ క్లర్క్ స్కాన్ చేస్తాడు. దరఖాస్తుతో పాటు అందించిన పత్రాలనుస్కాన్ చేసి సబ్‌కలెక్టర్‌కు మెయిల్ ద్వారా ఫార్వర్డ్ చేస్తాడు. వెంటనే సంబందిత దరఖాస్తుకు ఓ ఫైల్ నంబర్ జనరేట్ అయి దరఖాస్తు దారుని సెల్ నంబరుకు మెసేజ్ వస్తుంది. ఓ స్లిప్‌ను సైతం దరఖాస్తు దారునికి అందజేస్తారు. సంబందిత దరఖాస్తును ఎక్కడా ఉన్నప్పటికీ సబ్ కలెక్టర్ తన వీలును బట్టి ఆన్‌లైన్‌లో పరిశీలించి వెంటనే సెక్షన్ అధికారికి పంపుతారు. సబ్‌కలెక్టర్ నుంచి వచ్చిన దరఖాస్తును సెక్షన్ అధికారి పరిశీలించి నోట్‌ఫైల్‌ను గానీ, డాక్యుమెంట్లను గానీ జతపరిచి తిరిగి పంపుతారు. దరఖాస్తు దారుడు కోరుకుంటే ఏ రోజు ఏ సమయంలో సంబందిత దరఖాస్తు స్టేటస్ ఏమిటో తెలుసుకునే వీలును వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. చాలా రోజులు పెండింగ్‌లో ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించుకునే వీలు ఉంటుంది.

నేరెళ్ల ఘటన అమానవీయం

- బాధితులను పరామర్శించేందుకు రమణ ఆధ్వర్యంలో నేడు బస్సుయాత్ర
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు

జగిత్యాల టౌన్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన సంఘటన అవమానవీయంగా ఉందని దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని జగిత్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ నివాసంలో విలేకరుల సమావేశం మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల ఘటనలో పోలీసుల చేతిలో లాఠీదెబ్బలు తిన్న దళితులను ఓదార్చేందుకు టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ ఆధ్వర్యంలో శుక్రవారం బస్సుయాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

మల్యాల : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు అన్నారు. గురువారం మల్యాలలోని ఎంఆర్‌పీఎస్ నాయకుల నిరాహార దీక్ష శిబిరం సందర్శించి మద్దతు తెలిపారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్ధసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్ధసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్

సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కెసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

RK Media - 7799777904

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
Cinemax శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 1.45,4.40,10.35
ASIAN CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN MULTIPLEX ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
SVC **కృష్ణ** కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం
SVC **శ్రీతిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
